## ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్



16లో...


# నల్లగొండ వార్త




నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 28, అక్టోబర్ 2023 16 పేజీలు


## బీజేపీ అధికారంలోకి వస్తే

# బీసీనే ముఖ్యమంత్రి చేస్తాం

- కుటుంబ పార్టీలను సాగనంపండి
- తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తారా ..?
- సూర్యాపేట బీజేపీ జనగర్జనలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా







ప్రభాతవార్త, సూర్యాపేట : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది కుటుంబ పాలన. ప్రజా సంక్షేమం పట్టదు .. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయరు .. రెండు పార్టీలు ఒకే తాను ముక్కలు. ఎన్నికల తరువాత కూడా కలిసే అవకాశం లేకపోలేదు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పెరిగి పోయింది. అనుకోని స్థాయికి అవినీతి పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినప్పుడు అభివృద్ధిని మర్చిపోయింది. ముఖ్యమంత్రి కేసిఆర్ తన కుమారుడు కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తన కుమారుడు రాహూల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ప్రయత్నిస్తుంది. కుటుంబ పాలన కావాలా .? దేశ, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే పార్టీని ఎన్నుకుంటారో ప్రజలే నిర్ణయించుకోవాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు.

2లో...

## ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థుల

# ఖరారు

### రెండవ జాబితా విడుదల చేసిన ఏఐసిసి



ప్రభాతవార్త సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీ అదిష్టానం శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండవ జాబితాను శుక్రవారం విడుదల చేసింది. మొదటి జాబితాలో 55మందిని ప్రకటించగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. రెండవ జాబితాలో 45మంది అభ్యర్థులను ఖరారు చేస్తూ ఏఐసిసి ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భువనగిరి నియోజకవర్గం నుండి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దేవరకొండ నేనావత్ బాలునాయక్ అభ్యర్థిత్వాలను ఖరారు చేసింది. వివరాలు 2 పేజీలో...

## అమిత్‌షా హామీతో

# హర్షాతిరేకాలు

**మెనిఫెస్టోలో బీసీకి ముఖ్యమంత్రి పదవి చేర్చనున్న బిజెపి**

**పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన బిజెపి జనగర్జన**

ప్రభాతవార్త సూర్యాపేట : ఎన్నికల కోడ్ కూసినప్పటి నుండి టిక్కెట్ కెటాయింపులో బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తామని బిజెపి అదిష్టానం, ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అంటున్న మాటలు, ఇచ్చిన హామీ ఎట్టకేలకు నిజమైంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా శుక్రవారం సూర్యాపేటలో జరిగిన జనగర్జనలో రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని సభ ముఖంగా ప్రకటించడంతో బీసీ నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అమిత్‌షా ప్రకటిస్తారని ముందుగా ఎవరు ఊహించలేదు. కేంద్ర బిజెపి నాయకత్వం మొదటి నుంచి తెలంగాణ రాష్ట్రంపై దృష్టిసారించింది. కొద్ది రోజులుగా రాజకీయ పరిస్థితులను గమనిస్తుంది.

2లో...

# బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తాం

మొదటి పేజీ తరువాయి



ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపన్యాసం ప్రారంభానికి ముందు పిల్లలమర్రి దేవస్థానంలోని పరమేశ్వరుడిని నమస్కరిస్తూ ఆశీర్వదించాలని వేడుకుని ఉపన్యాసం ప్రారంభించారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మాట ఇస్తే తప్పేది లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మవద్దని అన్నారు. బీజేపీ అధికారంలోకి వేస్తే బీసీని ముఖ్యమంత్రి చేసి తీరుతామని సభా ముఖ్యంగా స్పష్టం చేశారు. బీసీలకు బీజేపీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ పేదల పార్టీ అని, బీఆర్ఎస్ పేదల వ్యతిరేకి అని అన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మూడెకరాల భూమి ఏమైందని ప్రశ్నించారు. దళితులకు రూ.50వేల కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి కృషి చేస్తామని రూపొందించిన కార్యాచరణ ఎటుపోయిందని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశ్నించారు. బీసీల సంక్షేమానికి రూ.10వేల కోట్లు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. బీసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టి కమీషన్‌లను కూడా ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలంతా ఆశీర్వదించాలని, మద్దతు ఇవ్వాలని, బీజేపీ అభ్యర్థులను బలపరచాలని కోరారు. గిరిజన సంక్షేమానికి గిరిజన విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని, అదేవిధంగా పసుపు బోర్డును కూడా బీజేపీ ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి లక్షలాది రూపాయలు కేటాయించింది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణము పూర్తి కావస్తుందని, 550 సంవత్సరాల నుండి జరుగుతున్న పోరాటానికి ఫుల్‌స్టాప్ పెట్టి దేవాలయ నిర్మాణానికి కృషి చేసిన ఘనత బీజేపీదేనని అన్నారు. త్వరలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అయోధ్యలోని రామమందిరంలో పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సూర్యాపేట ప్రజలంతా అయోధ్యకు రావాలని శ్రీరాముడి అనుగ్రహం పొందాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. కిసాన్ సమ్మాన్ నిధి నుండి రైతులకు సంవత్సరానికి రూ.50వేలు అందించింది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. ఇందుకు గాను రూ.9వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. నాలుగు నెలలకు ఒకసారి రైతుల ఖాతాల్లో సదరు పైకం జమ అవుతుందని అన్నారు. జన్ జీవన్ మిషన్‌లో భాగంగా పరిశుభ్రమైన నీరు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద వాడికి 5 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావును జిల్లాలోని బీజేపీ అభ్యర్థులందరిని ఎన్నికల్లో గెలిపించాలని అమిత్‌షా కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ .. పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా అని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాలను హైద్రాబాద్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరుపుకున్న విషయాన్ని గుర్తుచేశారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు గాను రూ.1.2వేల కోట్లు మంజూరు చేసి 2,500ల కిలోమీటర్ల దూరం జాతీయ రహదారులను నిర్మించుకోగలిగామన్నారు. హైద్రాబాద్ నుండి విజయవాడకు 6వే లైన్ విస్తరణకు కృషి చేస్తానని అన్నారు. ఇండస్ట్రియల్ కారిడర్‌గా సూర్యాపేట జిల్లాను తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత వైద్యం, వైద్య కల్పిస్తామని, పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని అవినీతిని నిర్మూలిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమంత్రిని ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు కవలపిల్లలు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, బూర్చు రేలంగి రాజు, కడియం రామచంద్రయ్య, ప్రేమేందర్‌రెడ్డి, నివేదితరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్‌షాను నాయకులు సన్మానించారు. కళాకారులు పడిన పాటలు, సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# అమీత్‌షా హామీతో హర్షాతిరేకాలు

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పక్షాల కేటాయింపు ఆ తరువాత ఏర్పడుతున్న అసమ్మతి తదితర రాజకీయ సమీకరణాలను పరిశీలిస్తూ రాష్ట్రంలో 50శాతం పైబలుకు ఉన్న బీసీలను తమవైపు తిప్పు కోవాలని వేసిన ఎత్తుగడలు కార్యరూపదాల్చుతుండటంతో పార్టీలోని బీసీ శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముందుగా బిజెపి ప్రకటించిన మొదటి జాబితాలో 52మందికి గాను 19మంది బీసీ అభ్యర్థులకు టిక్కెట్లు ఖరారు చేశారు. రెండవ జాబితాలో కూడా సరియైన ప్రాధాన్యత కల్పించే దిశగా చర్యలు చేపట్టింది. మరో అడుగు ముందుకు వేసి బీసీకి సిఎం పదవి ఇస్తామని ప్రకటించడంతో బీసీలకు బిజెపి పార్టీ అదిష్టానంపై పూర్తి విశ్వాసం ఏర్పడింది. ప్రస్తుతం ప్రకటించిన మొదటి జాబితాలో సీనియర్ నాయకులైన బీసీలకు టిక్కెట్లు ఇచ్చిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వస్తే ఉన్న సీనియర్లలో బీసీని ముఖ్యమంత్రిగా ఎన్నిక చేసే యోచనలో పార్టీ అదిష్టానం ఉంది. బిజెపి ఇంకా ఎన్నికల మెనిఫెస్టో విడుదల చేయలేదు. మెనిఫెస్టోలో కూడా బీసీ సిఎం చేస్తామని పేర్కొననున్నట్లు సమాచారం. అమీత్‌షా సభ విజయవంతం కావడం, బీసీని సిఎం చేస్తామని ప్రకటించడం పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి అమీత్‌షా సభ ముందు ఉంచడంతో జనం హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. రైతుబీమాను ప్రవేశపెట్టి అమలు చేస్తామని ప్రజలకు అందుబాటులో ఉండే సిఎంను ఎన్నిక చేస్తామని ప్రకటించడంతో ప్రజల్లో ఆలోచనలను రేకెత్తించింది. హైద్రాబాద్ టూ విజయవాడ రహదారిని సిక్స్‌వేగా విస్తరిస్తామని ప్రకటించడం మరింత సౌకర్యం కలగనుంది. అవినీతి నిర్మూలనపై ప్రత్యేక దృష్టిసారిస్తామని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందిస్తామని మంత్రి అమీత్‌షా ప్రకటించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని వేలెత్తి చూపారు. బిజెపి పేదల పార్టీగా పేర్కొనడం, సభకు వచ్చిన వారి ఆకర్షించింది. అదేవిధంగా అయోధ్యలో త్వరలో రామాలయాన్ని ప్రారంభించుకోబోతున్నామని మంత్రి స్పష్టం చేయడంతో హిందూవుల సంతోషానికి అవధులు లేవు. అంతే కాకుండా కుటుంబ పార్టీలు, పాలనను ఉదాహరణలతో వివరిస్తూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు అందజేసే ఉచితబియ్యంపై స్పష్టత ఇచ్చారు. ఏదిఏమైనప్పటికి బిజెపి జనగర్జన సభ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

# ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

మొదటి పేజీ తరువాయి

రాజగోపాల్‌రెడ్డి 2009లో భువనగిరి నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైయ్యారు. 2018లో మునుగోడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. 2022లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఉప ఎన్నికల్లో ఓటమి పాలైయ్యారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్‌లో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే సమక్షంలో చేరారు. వెంటనే ఏఐసిసి ఆయనకు మునుగోడు నుంచి పోటీచేసే అవకాశం కల్పించింది. నేనావత్ బాలునాయక్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009లో దేవరకొండ నియోజకవర్గం నుండి గెలుపొందారు. కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ అదిష్టానం ఇప్పటి వరకు 9నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారు చేసింది. మూడవ జాబితాలో మిగిలిన ముగ్గురు అభ్యర్థులు ప్రకటించనున్నారు. ఆశావాహులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

# కాంగ్రెస్‌తోనే నిజమైన అభివృద్ధి - వేముల



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలుసుకున్న నాయకులంతా మళ్ళీ కాంగ్రెస్‌తో కలిసి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో వస్తున్నారని, బలమైన నాయకులతో పార్టీ మరింత బలపడి రానున్న ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించి ప్రజలకు ఆరు గ్యారంటీలను అందిస్తుందని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో స్థానిక సర్పంచ్ నూకల శంకర్ ఆధ్వర్యంలో వేముల వీరేశం సమక్షంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.వారికి వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో దాసి లింగయ్య, దాసరి నర్సింహ్మ, దాసరి సత్తయ్యలకు చెందిన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు ఉన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులుగడ్డం పశుపతి, యాదవ సంగం చైర్మన్ పల్లగొర్ల లింగయ్య, పెద్దగొల్ల మేడబోయిన ఐలయ్య, మేడబోయిన అంజయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టిగుండ్ల రవి, బండి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు నాగరాజు, సంఘం నాయకులు, కోనేటి హనుమయ్య, పంతంగి జానయ్య, సాగర్ల యాదయ్య, షేక్ జాన్ సయ్యద్, దాసరి చిన్న రవి, యూత్ అధ్యక్షుడు బొంగు నరేష్, స్థానిక శ్రీకాంత్, బండి మహేష్, అంతటి భాను ప్రకాష్, షేక్ షాహీద్, గొలుసుల పవన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంగదుడ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైరవిహారం

## ...పదిమందికి గాయాలు

**చండూరు,27అక్టోబర్,ప్రభాతవార్త :** పిచ్చికుక్క పదిమందిని గాయపరిచిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానిక భవాని శంకర్‌నగర్‌లో ఏడుగురు మహిళలను తీవ్రంగా గాయ పరచడంతో అందులో ముగ్గురిని 108వాహనంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం సంత కావడంతో పిచ్చికుక్క సంతలో ప్రవేశించి మరో ముగ్గురిని గాయపరిచింది.దీంతో భయబ్రాంతులకు గురైన ప్రజలు కుక్కను వెంటనే చంపేశారు.బాధితులు తీవ్ర గాయాలు అవడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వ్యాక్సిన్ వేయించుకున్నారు.ఇలాంటి పిచ్చికుక్కల విషయంలో చాలా



జాగ్రత్తగా వ్యవహరించాలని , ఊర కుక్కలను ఇండ్లలోకి గాని, పిల్లలదగ్గరకుగాని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ఎం.రాజు ప్రజలకు సూచించారు.హాస్పిటల్‌లో కుక్క కాటు వ్యాక్సిన్ రెడీగా ఉందని బాధితులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు





# ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## - గ్రామాల్లో ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

*గరిడేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

వచ్చే ఎన్నికల్లో ఆరుగ్యారంటీ పథకాలతో ప్రజల ముందుకు వెళ్తున్న కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయమని మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రడ్డి అన్నారు. మండలంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగాపురం, రాయినిగూడెం, కీతవారిగూడెం, తాళ్లమొల్కాపురం, రేగులగడ్డ తండ కొత్తగూడెం గ్రా మాల్లో పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వచ్చే ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలి పించాలని, కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పయిడిమర్రి రంగనాథ్, మండల వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజిగౌడ్, కటకం రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణప్రసాద్, జిల్లా నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, చాంద్‌మియా, నాగరాజు, కోటిరెడ్డి, ఎంపిటిసిలు సందీప్, పరమేష్, మల్లారెడ్డి, బాలు, వెంకన్న, సాంబయ్య, వెంకటేశ్వర్లు, వెంకట నరసయ్య, సోమయ్య, శివనాయక్, యాదగిరి, బాజీ, నాగయ్య, గుండు అశోక్, నరేష్, నాగరాజు, సాయితో పాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఉత్తమ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం పట్ల నిరసన :** మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసెడెంట్ మకూలగుండ్ల సీతారాంరెడ్డి ఖండించారు. ఉత్తమ్ మాటలను వక్రీకరించటమే కాకుండ గ్రామంలో ఉత్తమ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. సమావేశంలో కల్మల్‌చెర్వు గ్రామపార్టీ అధ్యక్షులు యోహాన్, ఆరె కృష్ణారెడ్డి, బచ్చలకూరి కృష్ణప్రసాద్, ఉపసర్పం చ నట్టె విజయ్, నాయకులు బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణరెడ్డి, మూలగుండ్ల సైదిరెడ్డి, ఆదిరెడ్డి, ప్రేమ్‌కుమార్, రమణ, నగేష్, రమ్యఅనిల్‌రెడ్డి, నట్టె శ్రీదేవినర్సింహరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల నుంచి ఉపాధ్యాయుల తొలగింపు

*నిడమనూరు, ప్రభాతవార్త. అక్టోబర్ 27ః*



ఎన్నికల నియమావళి గురించి శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సూచించిన విషయాలపై అధికారి మరియు, జిల్లా అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సిబ్బందిని పలు ప్రశ్నలు అడుతున్న సమయంలో శిక్షణ తరగతిలో ఉన్న ఉపాధ్యాయుడు లాలు నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడంతో శిక్షణ తరగతుల్లోనే ఉన్న జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి ఉపాధ్యాయుని నిర్లక్ష్య సమాదానానికి అగ్రహించి విధుల నుంచి తోలగించినట్లు మండల విద్యాధికారి బాలు తెలిపారు. ఈసందర్భంగా జేసీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల నిర్లక్షం వహిస్తే సహించేంది లేదని, ఎన్నికల సంబందించి ఈవీఎంల వినియోగం, మార్క్‌పోలింగ్ తదితర అంశాలపై జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఎన్నికల విధులకు సంబందించి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జానారెడ్డి, తేజయ్య, మధు, ప్రసాద్, పాపిరెడ్డి, తరి రాము, తహసీల్దార్ కృష్ణయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్‌పార్టీ

## - బిఆర్ఎస్ ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్‌పార్టీ

*గరిడేపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



ప్రజల సంక్షేమానికి మారుపేరు ఉంటే అది కాంగ్రెస్‌పార్టీనే అని పిసిసి అధికార ప్రతినిధి పయిడిమర్రి రంగనాథ్, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం గరిడేపల్లిలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు సంక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బులను ప్రజల ఖాతాలోకి వేయాలని రైతు బందు నిధులు కూడా పూర్తిగా పంపిణి చేయాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటే దానిని వక్రికరించి ఏదో ఒక రూపంలో ఆందోళన చేసి ప్రజలచూపును తమవైపుకు మరల్చుకునేందుకు చేసిన కుటిల ప్రయత్నంలో భాగంగానే రాస్తారోకోలు, దిష్టి బొమ్మలు దగ్ధం చేసే కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. మంచిమాటలను మాయ మాటలుగా మార్చే సంస్కృతి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఎన్ని మాయమాటలు చెప్పినా, ఎన్ని కుయుక్తులు పన్నినా ఈసారి ప్రజలు చూపు కాంగ్రెస్‌పార్టీవైపే ఉందన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పదిసంవత్సరాల పాలనకు అంతం చేసేందుకు అన్నివిధాల సిద్దమయ్యారని ఇక బిఆర్ఎస్ నాయకులు ఎన్ని పాచికలు వేసిన పలితం శూన్యమేనన్నారు. అనని మాటలు అన్నట్లుగా ఆరోపిస్తు రాస్తారోకోలు, ధర్నాలు, దిష్టిబొమ్మను దగ్ధం చేయటానిక వారు తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి అంటే ఉత్తమని, ఉత్తమ్ అంటే అభివృద్ధి అని ప్రజలకు తెలసన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసిన బిఆర్ఎస్ పార్టీ తప్పుడు విమర్శలు, ఆరోపణలు చేయటం పణంగా పెట్టుకుందని ఆరోపించారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, నట్టె విజయ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కటకం రమేష్, గుండు రా మాంజిగౌడ్, చాంద్‌మియా, నాగరాజు, జుట్టుకొండ సత్యనారాయణ, కందుల కోటిరెడ్డి, ఎంపిటిసిలు బాల్దూరి సందీప్, పరమేష్, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, ఎడవెల్లి బాలసైదులు, శంభయ్య, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల యుద్ధభేరిని జయప్రదం చేయండి

*బీబీనగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



మాదిగల సముచిత స్థానం కోసం జరుగబోయే మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ఓట్ల యాదగిరి అన్నారు. శుక్రవారం మాదిగల యుద్ధభేరి సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ నవంబర్ 5వ తేదీన ఇందిరా పార్కు వద్ద చేపట్టిన యుద్ధభేరి సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగనోళ్ల పోచయ్య, బగ్గారి రాములు, ఎర్రనోళ్ల లక్ష్మయ్య, బండారి శ్రీను, ముసిరిగాని కృష్ణ, ఆగనోళ్ల ముత్యాలు, మిరపకాయల బాలస్వామి, ఆగనోళ్ల స్వామి, భువనల్ల పోచయ్య, బండారి మహేష్, బోనాల మల్లేశం, ఎర్రంపల్లి శ్రీను తదితరులున్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లకు నేటికీ విద్యుత్ సౌకర్యం లేదు : బిఎస్పి

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



ఎంతో ప్రతిష్టాత్మకమని గొప్పలు చెబుకునే డబుల్ బెడ్ రూం లను ఏళ్ల తరబడి లబ్దిదారులకు పంచకుండా ఎన్నికల వేళ హడా హుడీగా ప్రారంభించిన ఇండ్లకు నేటికీ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదని బిఎస్పి నియోజవకర్గ ఇంచార్జి అందోజు శంకరాచారి ఆరోపించారు. శుక్రవారం ఆయన సర్వేల్‌లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఆయన సందర్శించారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇస్తామని చెప్పిన ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం లేకపోవడం ఏమిటన్నారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో మట్లాడిన శంకరాచారి తక్షణమే విద్యుత్ సౌకర్యంతో పాటు మౌళిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ మరో ఇంచార్జి ఏర్పుల అర్జున్, ప్రధాన కార్యదర్శి కత్తుల నర్సింహా, మాజీ సర్పంచు ఈసం సోమేష్, లక్ష్మీనరసింహా, ఈసం నవీన్, చిరగోని మహేష్, ఏర్పుల క్రాంతి తదితరులున్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఅర్ఎస్ పాలన



## ః నోముల భగత్, రాంచందర్‌నాయక్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 27ః*

రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఅర్ గత అరేళ్ల క్రితం రైతుబందు పథకాన్ని ప్రవేశపెట్టి రైతు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని బీఅర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి నోముల భగత్; రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లు అన్నారు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు బంధు పథకం కింద పెట్టుబడి సహాయంగా ఎకరానికి 5వేల రూపాయలు చొప్పున ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభంలో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులను జమ చేస్తుందన్నారు. రాష్రష్టంలో త్వరలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల



నేపథ్యంలో రైతుబంధు పథకాన్ని అపాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం బాధాకరం, సిగ్గుచేటన్నారు. పథకాన్ని నిలుపువదల చేయాలని కోరిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో రైతులు ఓటు బందుతో సమాదానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ముమ్మాటీకి రైతు వ్యతిరేక పార్టీ అని, వ్యవసాయానికిరైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ చాలు అన్న కాంగ్రెస్ ప్టాని వచ్చే ఎన్నికల్లోరైతులు బొంద పెట్టాలన్నారు. అనంతరం నిడమనూరు ఒడలం ముప్పారం, వెంకన్నగూడెం గ్రామాల నుండి పలువురు కాంగ్రెస్ వీడి బీఅర్ఎస్‌లో చేరగ వారికి కండువాలనుకప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, బొల్లం రవి, ఎన్నమల్ల సత్యం, ఉన్నం భాస్కర్, చిలుముల సంతోష్, దారిబ్ లింగప్ప, వెంకటరమణ, భాస్కరనారాయణ, బొల్లం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం మల్లన్న వెంటే మేమంతా



మునగాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సారథ్యంలో కోదాడ నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందు తున్నాయని కనుమరుగు అవుతున్న కుల వృత్తులకు ఉతం ఇస్తుంది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, రాజకీయాల కోసం మా కులాన్ని కీలు బొమ్మగా వాడుకున్నారు. తప్ప ఏపార్టీ, ఏ నాయకులు మా కోసం చేసింది ఏమి లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మా కులానికి తగిన గుర్తింపు లేదు. కానీ కేసీఆర్ నాయకత్వంలో మాకు తగిన గుర్తింపు చేతినిండా పనితో ఆర్థికంగాను బాగుపడ్డామంటే దానికి కారణం సీఎం కేసీఆర్ అన్నారు. కావున పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అంద జేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమ కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని తెలిపారు. మీ బిడ్డగా ఆశీర్వదించండి, సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# జనగర్జనకు తరలిని పార్టీ శ్రేణులు

నడిగూడెం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



సూర్యాపేటలో జరిగిన బిజెపి జనగర్జన సభకు నడిగూడెం మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సిరిపురం, రామచంద్రాపురం, రత్నవరం, నడిగూడెం, తెల్లబెల్లి తదితరల గ్రామాలలో ర్యాలిలు నిర్వహించి తరలి వెళ్లారు. ఈమేరకు వాహనాలను ఏర్పాటుచేయడంతో కార్యకర్తలకు సౌకర్యం కలిగింది. బిజెపిని గెలిపించాలంటు నినాదాలు చేస్తు సభకు వెళ్లారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దున్నా సతీష్, నాయ కులు లతీఫ్, నాగరాజు, పరబ్రహ్మాచారి తదిత రులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం యువత నిరుద్యోగులు ఉద్యమాలు నిర్వహించాలి

కోదాడ రూరల్, ప్రభాతవార్త:




విద్యా, వైద్యం, ఉపాధి నేటి యువతకు బిక్ష కాదని అవి రాజ్యాంగం కల్పించిన హక్కులు అని వాటిని సాధించుకోవడం కోసం నేటి యువత, నిరుద్యోగులు పాలకవర్గాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైనదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేవూరి కొండలు పిలుపునిచ్చారు. పట్టణంలోని భూపేష్ భవన్‌లో ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత యువజన సమాఖ్య పొత్తిళ్లల్లోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు, సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగిపోతున్నదని అన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, విద్య వైద్య రంగాలను పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలని, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం మరియు భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయి మంట్ గ్యారంటీ యాక్ట్‌ను రూపొందించి నిరుద్యో గులకు ఉపాధి అవాకాశాలు కల్పించాలని ఏఐఎఫ్ సమర శంఖారావం పూరిస్తూ ఈనెల 29,30వ తేదీలలో రెండు రోజులపాటు హైదరాబాద్ మహా నగరంలో జరిగే రెండవ రాష్ట్ర మహాసభలకు సూర్యాపేట జిల్లా నుండి యువకులు, నిరుద్యోగులు వేలాదిగా తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని దాని ద్వారా ఆ నిర్దిష్ట ఖాళీలను నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా కచ్చితంగా భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా మోతిన్ రాము నసీర్ జానీ సైదులు నాగులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పాటుపడ్డ ప్రభుత్వం

నడిగూడెం అక్టోబర్ 27 ప్రభాతవార్త



బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని మైనార్టీల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసిందని బిఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నాయకులు ఖలీల్ అహ్మద్ అన్నారు. స్థానికంగా శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈనెల 29న కోదాడులో జరిగే ప్రజా ఆశిర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తున్న సందర్భంగా మైనార్టీలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్య క్రమంలో నాయకులు లాల్ మహ్మద్, జలీల్, గౌస్, గౌస్‌మియా, జానీమియా, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం

చిలుకూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త ;



మండలకేంద్రంలోని పాత చిలుకూరు గ్రామ పంచాయతీ పరరిధిలోని పదవ వార్డు ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన సంఘటన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పదవ వార్డు మహిళలు మాట్లాడుతూ మా వార్డులో త్రాగు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామనిఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల నుండి త్రాగు నీరు రావడంలేదని పదవ వార్డు సభ్యునికి, సర్పంచ్ కి తెలియజేసిన పట్టించుకోవడంలేదని వారు అన్నారు. సర్పంచ్‌ని వివరణ కోరగా మోటర్ రిపేర్‌కి ఇచ్చామని వెంటనే త్రాగు నీరు అందించేలా చూస్తామని తెలిపారు.

# జన గర్జన సభకు తరలిన బిజేపి శ్రేణులు

చిలుకూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త ;



అమిత్ షా జన గర్జన సభకు చిలుకూరరు మండలం నుంచి బెతవోలు ఆచార్యులగూడేం, చిలుకూరు గ్రామాల నుంచి సూర్యపేటకు బిజేపి శ్రేణులు బోరీగా తరలివెళ్లారు. చిలుకూరులో బిజేపి నాయకులు ఒరుగంటి కీట్టు ఆధ వ్యర్యంలో బెతవోలులో బిజేపి నాయకులు శ్రీనివాస్, నరసింహా ఆద్వర్యంలో బస్‌లలో తరలివెళ్లారు.

# సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

నడిగూడెం అక్టోబర్ 27 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో గడప గడపకు ప్రచారం చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు ఈనెల 29న ముఖ్యమంత్రి కెసిఆర్ కోదాడులో జరిగే ప్రజా ఆశిర్వాద సభకు హాజరవుతున్నందున విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ఇంటింటి ప్రచారం చేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

# ఎంపివో వర్కాల మోహన్‌రెడ్డికి ఘనంగా సన్మానం

పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్27,ప్రభాతవార్త:




మండలంలో ఇంచార్చ్ ఎంపిడివోగా పనిచేసిన వర్కాల మోహన్‌రెడ్డికి పంచాయతీరాజ్,ఉపాధీహామి సిబ్బంది ఘనంగా సన్మానించారు,శుక్రవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎంపీడివో ఆజ్మీరా దేవికా,పంచాయతీరాజ్,ఉపాధీహామి సిబ్బంది ఆయన శాలువను కప్పి సన్మానించారు,ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్, టిఏలు గిరిబాబు, దశరథరెడ్డి, రవి, అలివేలు, పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్ అసిసెంట్లు తదితరులు పాల్గొన్నారు,

# ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

అనంతగిరి ప్రభాతవార్త:



మండల పరిధిలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 29న జరిగే సీఎం కేసిఆర్ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ పిలుపునిచ్చారు. వాయిల సింగారంలో జరిగిన గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ..ఆదివారం జరిగే సీఎం ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యకర్తల సమన్వయపరిచి నిర్ణీత సమయంలో కోదాడలోని సీఎం సమావేశ ప్రాంగణానికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకటేశ్వర్లు, కంటూ శ్రీకాంత్, బుర్ర వెంకన్న, దేవరపల్లి నాగరాజు, బోర్ర యశ్వంత్, రామారావు, గురువయ్య, జకరయ్య, గూడపూరి వెంకటయ్య, ప్రవీణ్, పుల్లప్ప, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్‌రావు మెప్పుకోసం తిప్పలు పడుతున్న అధికార పార్టీ నాయకులు

మాడ్గులపల్లి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మెప్పు పొందేందుకు మండల ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అధికార పార్టీ నేతలు వందలాది మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటిస్తూ అంకెల గారడీ చేస్తున్నారని మాడ్గులపల్లి జడ్పీటిసి పుల్లెంల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మండల పరిధిలోని పాములపాడులో 300మంది, చిరుమర్తి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో 400మంది కల్వలపాలెంలో 70, ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీలో 30కుటుంబాలు మొత్తంగా 1500మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చిరుమర్తి గ్రామానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు వద్దని వచ్చినట్లయితే బ్రిడ్జి వద్ద సూసైడ్ చేసుకుంటామని స్థానికులు లొల్లి చేస్తే ఇంటలిజెన్స్ అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేను ఊరిలోకి రాకుండా వెళ్లిన విషయం అందరికి తెలిసిందన్నారు. చిరుమర్తిలో మొత్తం 900ఓట్లు ఉండవని అలాంటిది 400మంది బిఆర్ఎస్ పార్టీలో ఎలా చేరారో వారే సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా ఆగామోతూ ౭ర్‌లో దళితబంధు 14యూనిట్లను 70మందికి పెంచుతున్నామని, కల్వలపాలెంలో 70, ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్



పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం అవాస్తవమని కేవలం దళితబంధు, బిసిబంధు పథకాలను ఆశగా చూపడంతో కొందరు కార్యకర్తలు పార్టీని వీడితే గొరంతను కొండంతలుగా చూపి ఎమ్మెల్యే మెప్పు పొందడం కోసం బిఆర్ఎస్ పార్టీ నేతలు పోటీ పడుతున్నారని ఆరోపించారు. నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవ్వరూ బిఆర్ఎస్ పార్టీలో చేరడం లేదని అధికార పార్టీ ప్రలోభాలకు ఆశపడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో పార్టీకి ఏలాంటి నష్టం లేదన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నర్సింహ్మ, డిసిసి ఉపాధ్యక్షుడు బట్టు మాధవరెడ్డి, ఆగామోతుకూర్ ఎంపిటిసి ఆగా షఫీ, నాయకులు కట్టా సిద్దార్థరెడ్డి, ఎరకల వెంకన్న అధ్యక్షుడు, అర్రురి నరేష్, కంకణాల పింగల్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, తులసిరెడ్డి, ప్రసాద్, బక్కయ్య, మంత్రాల వెంకట్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, సతీష్, నాగిరెడ్డి, పుట్టా రాజయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా శివాజీనగర్ యూత్

వేముపల్లి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):



మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన చెవుల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శివాజీనగర్ యూత్ సభ్యులు కె.మహేష్, బి.రాము, బి.సంతోష్, కె. సాయి క్రిష్ణ, కె.సోమరాజు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని నిర్యాణ కార్యక్రమానికి ఒక్క క్వింటాళ్లు బియ్యాన్ని అందజేశారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మోటకొండూరు (ప్రభాతవార్త):



మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని బుడగ జంగాల కాలనీ నుండి 30 కుటుంబాలు శుక్రవారం బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో కొమ్మగాని ప్రభాకర్, పంతుల రవి, నాయకులు చాడ శశిధర్ రెడ్డి, బొడిగె బిక్షపతి, బచ్చే రాములు, ఒర్సు యాదగిరి, ఆలకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ యుద్ధభేరి సభకు తరలిరండి

గుండాల (ప్రభాతవార్త):



టిఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ గుండాల మండల అధ్యక్షులు నత్తి కృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద నవంబర్ 5న జరిగే మాదిగల యుద్ధభేరి మహాసభకు మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న మీసాల ఉప్పలయ్య మాదిగ, గ్యాదపాక మల్లేష్ మాదిగలు మాట్లాడుతూ.. మాదిగ చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేస్తామని మాదిగలకు బీజేపీ పార్టీ కేంద్రంలో మా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో చట్టబద్ధత చేస్తామని ఇచ్చిన వాగ్దానం నేటికీ అమలు కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర కులాలకు ఇస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే మాదిగ కులవృత్తి అయిన డప్పు, చెప్పు వృత్తికి పెన్షన్ ఇస్తామని నేటికీ ఇవ్వలేదని, అందుకు మాదిగల యుద్ధభేరి సభకు గుండాల మండలం నుండి అత్యధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పందుల శ్రీరాములు, కళ్యాణ్ యాదగిరి, పందుల మహేష్, గ్యాదపాక శివ, ఎర్ర సందీప్, అరవింద్, లక్కీ బాబు, మందుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాక్ పీస్‌లపై దేవత మూర్తుల ఆకృతులు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గొడిశెల ధనంజయ్ గౌడ్ చాక్పీస్లపై దేవత మూర్తుల ఆకృతులను చిత్రీకరించాడు. దీంతో అందరి మన్ననలు పొందుతున్నాడు. నాలుగు సంవత్సరాల నుండి భువనగిరి జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ స్ఫూర్తితో సొంతంగానే కలలో ఆరితేరాడు. అనేక రకమైన చిత్రాలను వేసి స్ఫూర్తిదాయకమైన ఫోటోలతో పలువురి మెప్పు పొందాడు.





## పాలకవర్గాల మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోవద్దు

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

పాలకవర్గాల మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మరోసారి మోసపోవద్దని, ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రజలు నిలదీయాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శుక్రవారం పోచంపల్లి పట్టణంలో





జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని, మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో దేశంలో మోడి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. రాష్ట్రంలో దళిత ముఖ్యమంత్రి మొదలుకొన్ని అన్ని ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, తిరిగి ఎన్నికల్లో గెలవడానికి ప్రజలకు మోసపూరిత హామీలు ఇస్తున్నారని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే రాజకీయ నాయకులను గత హామీలతో పాటు నియోజకవర్గ అభివృద్ధిపై, రోడ్లు, తాగునీరు, ఐకేపీ సెంటర్స్ తదితర అంశాలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల్లు నరసింహ, ధనరాజు, సూరిబాబు, పార్వతమ్మ, సరస్వతి, లావణ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ఆపేయాలని ఈసీకి ఫిర్యాదు చేయడం నీతిమాలిన చర్య

మోత్కూర్ (ప్రభాతవార్త):

అధికారమే పరమావధిగా నీచ రాజకీయాలు చేస్తూ రైతులకు ఇతర సామాజిక వర్గాలకు న్యాయం చేయకపోగా అన్యాయం చేసే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మర్రి అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పథకాలు అనేవి నిరంతర ప్రక్రియ అని, అది రాజకీయాలకు, ఓట్లకు, ఎలక్షన్‌లకు సంబంధించినవి కావు అని, ఇప్పుడే ప్రారంభించినవి



కావు ఆపివేయాటానికి, ఇప్పుడు ప్రారంభించిన పథకాలు అయితే వాటికి కోడ్ ఉంటుందని, కానీ ఎప్పుడో ప్రారంభమైన పథకాలకు కోడ్ వర్తించదనే సోయిలేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. మంచిగా పాలిస్తున్న పార్టీ కాళ్లల్లా కట్టెలు పెట్టి ప్రజల నోటికాడి బుక్క కొట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టే సమయం దగ్గర పడిందని అన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని తెలంగాణ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల జోలికి వెళ్లవద్దని హితవు పలికారు. ఆలా చేస్తే ప్రజల ఆగ్రహంలో మాడిమసై పోక తప్పదని హెచ్చరించారు.

## వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని తహసిల్దార్‌కు వినతి

భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ భూదాన్‌పోచంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వరిధాన్యంను కొనాలని స్థానిక తహిసిల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .. సింగిలివిండో, ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రాలను గత వారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు కానీ నేటి వరకు కాంటలు మొదలు పెట్టలేదని వాపోయారు. దీంతో రైతులు వరి ధాన్యాన్ని నేలపై కల్లాలకు తెచ్చి రైతాంగం పట్టాలు కిరాయికి తెచ్చి ధాన్యం వద్ద కాపల ఉండి, రైతులు ఇబ్బందులు పడుతున్నారని కావున త్వరితగతిన కాంటలు మొదలు పెట్టాలని కోరారు. లేని యెడల సోమవారం కాంగ్రెస్ పార్టీ తరుపున ధర్నా చేస్తామని అన్నారు.

## మోత్కూర్ మండల పాస్టర్స్ కమిటీ ఎన్నిక

మోత్కూరు (ప్రభాతవార్త):



మోత్కూర్ మండల పాస్టర్స్ కమిటీని శుక్రవారం కర్మెల్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కాపర్తి సైమన్, ప్రధాన కార్యదర్శిగా బాకీ పరంజ్యోతి, కోశాధికారిగా వరికుంటల విజయ రాజ్, ఉపాధ్యక్షులుగా రఘు, గౌరవ అధ్యక్షులుగా ఏసయ్య, జాయింట్ సెక్రటరీగా పాల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ సమక్షంలో ఈ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు మందుల బాబురావు, కార్యదర్శి రమేష్, ఎలక్షన్ కమిటీ మెంబర్ సిమోన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజారత్నం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ని రైతులు నమ్మేపరిస్థితి లేదు

## మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతాంగం అందరు కాం గ్రెస్ పార్టీ వెంట ఉన్నారని తెలుసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ఓట్ల కోసం రైతుబంధును పొలింగ్‌కు రెండు రోజుల ముందు ఇవ్వటానికి ఓట్ల రాజకీయం చేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వానికి దమ్ముంటే నోటిఫికేషన్‌కు ముందు రైతుల ఖాతాల్లో రైతుబంధును జమచేయాలని మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్స రం యాసంగి పంటకు రైతులకు పెట్టుబడి కింద జనవరి నెలలో రైతుబంధు ఇస్తే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రైతుల ఓట్ల కోసం పోలింగ్‌కు ముందు రైతుబంధు ఇవ్వటాన్ని కాంగ్రెస్ పార్ట్ తప్పుపడుతుందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓట్లను ప్రభావితం చేసేవిధంగా పోలింగ్‌కు ఒకరోజు ముందు ఎందుకు ఇస్తారతని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల వెంట ఉంటుందని రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రైతుల మద్దతును కోల్పొయిందని ఆయన అన్నారు. వేసంగి పంటలను వేయవద్దని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ మాటలను రైతులు నమ్మె పరిస్థితిలో లేరనన్నాను. వేవంగి పంటలకు సంబంధించిన కొనుగోలు కే ంద్రాలను ఎత్తివేసిన సంగతి అందరికి తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు బంధు ఏనాడు వద్ద నలేదన్నారు. రైతుల విషయంలో బిఆ ర్ఎస్ పార్టీ చౌక బారు ప్రకటనలు చేయటం సి గ్గు చేట న్నారు. గత పంటల సీజన్‌లో రై తుల నుండి పంట క్విం టాళులుకు 10s ి లోలు తరుగు తీసిన విషయాన్ని గుర్తు చేశారు.



రైతులకు 24గంటల ఉచిత కరంటు అంటు చెపుతున్న ప్రభుత్వం 8గంటలు కూడ ఇవ్వటం లేదని రైతులను మభ్యపెట్టే విధంగా మాటలు చెపుతున్న బిఆర్ఎస్ నాయకులు రైతుల విషయంలో దానని అమలు చేయటం లేదన్నారు. కాంగ్రెస్ పార్ట్ అధికారంలోకి రాగానే ఎకరం భూమి ఉన్న రైతుకు పెట్టుబడి సాయం రూ.12వేలు చేస్తామని చెప్పినామని దానిని వెంటనే అమలుచేస్తామన్నారు. అదేవిధంగా కౌలురైతులకు కూడ పెట్టుబడి సాయం రరూ.12వేలు అందిస్తామని కాంగ్రెష్ పార్ట దైర్యంగా ప్రకటించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కౌలురైతు గురించి మాట్లాడటం లేదని బిఆర్ఎస్ పార్టీకి రైతుల పట్ల ప్రేమ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ క్వింటాళులుకు రూ.500బోనస్ ఇస్తామని చెపి ్పందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు రైతుల గురించి బిఆర్ఎస్ పార్టీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న సమయంలో మంథనిలో బిఆర్ఎస్ నాయకులు పిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేయటాన్ని ఆయన తప్పుపట్టారు. దీనిపైన తాము చట్టపరంగా ముందుకు పోతామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలోదిష్టిబొమ్మలు దగ్ ్ధం చేయకూడదని దీనిపైన అధికారులు స ్పందించాలన్నారు. రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను ప్రజలు, రైతులు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్ట రైతులపైన సవితి తల్లి ప్రేమ చూపుతుందని దీనిని రైతులు నమ్మె పరిస్తితిలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతలందరు కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉన్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి స్వరూప్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సి ంగరావు, వర్కింగ్‌ప్రసిడెంట్ బూడిద శంకర్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు కుడుదుల వెంకన్న కాంగ్రెస్ నాయకులు పార్వతి కిరణ్, మంథని రాకేష్, ఎంపిటిసి సత్యవతి రాజయ్యా, ఎడ్ల మదూకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్‌రెడ్డికి రోజురోజుకు పెరుగుతున్న సానుభూతి

## బిజెపి టికెట్ సనీల్‌రెడ్డి ఇవ్వాలని అధిష్టానం పై ఒత్తిడి

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో బిజెపి పార్టీ టికెట్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డికి ప్రకటించటంలో పార్టీ అధిష్టానం మీనమేషాలు లెక్కించటంతో నియోజకవర్గంలో సునీల్‌రెడ్డికి రోజురోజుకు సానుభూతి పెరుగుతుంది. నమ్మిన పార్టీని అంకిత భావంతో కష్టపడి పైకితీసుక రావటానికి నిరంతరం కృషిచేసే సునీల్‌రెడ్డి పార్ట అధిష్టానాలు టికెట్ కేటాయించే సమయంలో సునీల్‌రెడ్డి అన్యాయం చేస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారు. రాజకీయంగా ఏలాంటి మరకలు లేని స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు ఉన్న సునీల్‌రెడ్డి విషయంలో బిజెపి పార్ట అధిష్ టనం నాన్చే దోరణిలా వ్యవహరించటం పట్ల నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు నాయకులు అసంతృప్ తి వ్యక్ తం చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ విషయంలో సునీల్‌రెడ్డికి అన్యాయం జరిగిన విషయం నియోజవర్గంలోని ప్రతి ఒక్కరు నేటికి చర్చించుకుంటారు. అనాటి నుండి నేటి వరకు మంథని నియోజకవర్గంలోని ప్రజలకు సునీల్‌రెడ్డి పట్ల సానుభూతి ఉంది. ప్రస్తుతం బిజెపి పార్టీకూడ సునీల్‌రెడ్డి ద్వార నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయించుకుని తీరా టికెట్ విషయంలో మీనమేషాలు లెక్కించటం ఎంతవరకు సమంజసమని ప్రజలు భావిస్తున్నారు. బిజెపి మొదటి లిస్టులోనే సుల్‌రెడ్డికి పార్టీ టికెట్ కేటాయిస్తుదని భావించిన కార్యకర్తలకు నియోజకవుర్గం ప్రజలకు పార్టీ అదిష్టానం అంసతృప్తికి గురిచేయగా నేడు టికెట్ కేటాయింపులో సైతం వివక్షచూపే ప్రయత్నం చేస్తుందని ప్రచారం రావటంతో నియోజకవర్గంలో సునీల్‌రెడ్డి పట్ల మరింత సానుభూతి పెరిగింది. ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా ప్రత్యామ్నాయంగా బిజెపిపార్టీని తయారు చేసిన సునీల్‌రెడ్డికి అధిష్టానం టికెట్ కేటాంపులో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో తెలియక కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. మంథని టికెట్ విషయంలో బిజెపి అధిష్టానం వెంటనే నిర్ణయం ప్రకటించాలని బిజెపి అభిమానులు కోరుతున్నారు.



## ఇండియన్ నేవీకి ఎంపికైన రాజాపేట ఆడెపు శ్రవణ్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఆడెపు శ్రవణ్ ఇండియన్ నేవీ ఎస్ఎస్ఆర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. శుక్రవారం ఆయనకు నియామక పత్రం అందగా ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేశారు. వచ్చే నెల 15వ తేదీలోగా ఒడిస్సాలోని క్యాంపులో చేరాలని, ఆరు నెలల శిక్షణ ఉంటుందని నియామక పత్రంలో తెలియజేశారు. ఆడెపు శేఖర్ ఎంపిక పట్ల స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన లక్ష్య సాధన దిశగా శ్రమించి చివరికి సాధించాడని పలువురు అభినందించారు.




## బేగంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాధ్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత నిరంతరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి పాడుపడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ వివిధ పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదం వైపున దూసుకెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ చేయబోతున్నారని తెలియజేస్తూ ప్రవేశ పెట్టిన వివిధ పథకాల ద్వారానే ఇదంతా జరుగుతుందని తెలియజేస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, నీల బాలకృష్ణ, మంత్రాల సుమన్ బాబు, ప్యాట బాలరాజు, చిగుళ్ళ గణేష్, కొత్తపాట రాజేష్, మహంకాళి నర్సి ంహులు, నీల బిక్షపతి, జల శ్రీను, ఎండి.మ్ము, పెద్దోళ్ల రమేష్, భాస్కర్, తోట సత్తయ్య పాల్గొన్నారు.

## రాజాపేటలో కాంగ్రెస్ పార్టీ మహిళల ఇంటింటి ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కొరకు శుక్రవారం మహిళలు మేనిఫెస్టో వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు నిర్వహించారు. మొదటగా స్థానిక శ్రీ రామకృష్ణ మందిరంలో పూజలు చేసి బొట్టు పెట్టి ఓటును అభ్యర్థిస్తున్న మహిళలు చేయి గుర్తుకు ఓటు వేసి రాతను మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ కాలే సుమలత, గ్రామ అధ్యక్షురాలు పోలోజు విజయలక్ష్మి, వార్డు మెంబర్ ఆకిరెడ్డి ఉమా, మాజీ వార్డు మెంబర్ గోలేన ఎల్లమ్మ, నమిలే భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, నాయకులు బెడిదే నర్సి ంలు, ఐరేని నవీన్ కుమార్, మేడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు. రాజాపేట మండలంలో అన్ని గ్రామాలల్లో మహిళా నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటకు చెందిన మహమ్మద్ బాబర్ అలీ, వరిమడ్ల శీనులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజాపేటలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా, గొంగిడి సునీత ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో కంటే భారీ మెజారిటీ ఆలేరులో రానుందని అన్నారు. ఈనెల 29న ఆలేరులో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేశ, ఎడ్ల బాలలక్ష్మి, బెడిద వీరేశం, బోగ హరినాధ్, గుర్రం నర్సి ంలు, ఎర్రగోకుల జస్వంత్, మొగిలి ఇస్తారి, చింతల దాసు, ఎర్రగోకుల చంద్రయ్య, కాకల్ల ఉపేందర్, ఎర్రగోకుల రాజు, గొల్లెన రాజు, పోసుకొండ రాములు, విష్ణు, ఎర్రగోకుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల గెలుపుకోసం జాలలో ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం శుక్రవారం మండలంలోని జాలలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాఈర్ట అధికారంలోకి వస్తే ఇచ్చే మేనిఫెస్టోను గడపగడప వివరించారు. బీర్ల ఐలయ్యను గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచ్ గంధ మల్ల నరసింహులు, పారుపల్లి సత్తిరెడ్డి, కొల్లూరి శ్రవణ్‌కుమార్, కోటగిరి బాల చారి, కొనియాల రాంరెడ్డి, దావులపురం మధు, చెవిటి ప్రభాకర్, కాకర సామి, కందూరి రాజేష్, మొగిలి రాకేష్, వెంకటయ్యా, బర్మా బాలరాజు, కొల్లూరి శేఖర్, దొబ్బల విజయ్, నాగ మైసయ్యా, బర్మా విష్ణు, బర్మా మధు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



మండలంలోని అక్కెనపల్లి గ్రామంలోని ఐకెపి పిపిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ డిఆర్‌డిఓ సరస్వతి శుక్రవారం ప్రారంభించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని ఆమె కోరారు.రైతులు సెంటర్‌కు ఎఫ్ఏక్యూ ధాన్యం తీసుకురావాలని, తాలు తూర్పులా పట్టించాలి, ప్రతి రైతు మ్యాచర్ 17% లోపు ఉండాలని సూచించారు.కార్యక్రమంలో డిపిఎమ్ మోహన్ రెడ్డి, ఎపిఎమ్ డి.మైసేశ్వర్ రావు, సిసి రమాదేవి, ఎస్ఆర్‌పి స్వాతి, విఓ కావ్య, విఓఏ సుజాత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తేమశాతాన్ని సరిచూసుకోవాలి

*డిండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తి అమ్ముకోవాలంటే రైతులు తేమ శాతాన్ని ఇంటి దగ్గరే చూసుకొని జిన్నింగ్ మిల్లుకు తీసుకొని వెళ్లాలని మండల వ్యవసాయాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు శుక్రవారం వారు వివరాలను వెల్లడిస్తూ తేమ శాతాన్ని గుర్తించే పరికరం డిండి రైతు వేదికలో అందుబాటులో ఉన్నదని, కావున దయచేసి రైతులు జన్నింగ్ మిల్లుకు తీసుకుని వెళ్లకముందే తేమశాతాన్ని చూసుకొని వెళ్లాలని ఎఈఓ పరమేశ్వరి తదితరులు తెలిపారు.

## డిండి మండలంలో పోలీసుల కవాతు

*డిండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



డిండి మండలం లోని సమస్యత్మక గ్రామలైన ప్రతాప్‌నగర్, బొగ్గులదోన, గోనబోయిన పల్లి మరియు ఎర్రారం గ్రామాల్లో డిండి సిఐ సురేష్ ఆధ్వర్యంలో కేంద్ర ఐటిబిటి బలగాలతో కవాతు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిండి డిండ ఎస్ఐ దేరంగుల సైదులు, మరియు సిబ్బంది, మరియు ఇండో టిబిటన్ బార్డర్ పోలీస్ కమండర్ ప్రీతం చందు, 40 మంది ఐటిబిపి సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టంగూర్‌లో పోలీసుల కవాతు

*కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



కట్టంగూర్ మండలకేంద్రంతోపాటు మండలంలోని ఈదులూరు, కలిమెర, మునుకుంట్ల, దుగినవెల్లి, అయిటిపాములలో శుక్రవారం పోలీస్ బెటాలియన్, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా త్వరలో రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ కవాతను కట్టంగూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో ఐటిబిటి బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కవాతను స్థానిక ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

## ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి,

### ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు

*నకిరేకల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



డిల్లీ ఏఐసీసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమక్షంలో కోమటిరెడ్డి రెడ్డి బ్రదర్స్,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంగారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌరవ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతివిధ్యాసాగర,నకిరేకల్ యంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ గంగాధర్ రావు దంపతులు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టివిక్రమార్క పాల్గొన్నారు.

## గెలుపొందిన ఖిజోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎద్యుకేషన్‌ఖి విద్యార్థి

*నకిరేకల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ నందు నిర్వహిస్తున్న యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ మీట్ టోర్నమెంట్ నందు తైక్వాండో ఆటలో కట్టంగూర్ మండలం అయిటిపాముల జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఖిజోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎద్యుకేషన్‌ఖి విద్యార్థి సాయి ఫైనల్ ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపాడు. ఈసందర్భంగా సాయిని కళాశాల యాజమాన్యం అభినందించారు. యూనివర్సిటీ స్థాయిలో జిల్లాలోని అన్ని కళాశాలలు పాల్గొన్నప్పటికీ జోనా కళాశాల విద్యార్థి ఫైనల్ గేమ్ నందు గెలుపొందడం చాలా సంతోషకరమని కళాశాల యాజమాన్యం తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆటలందు మా కళాశాల విద్యార్థులు పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కళాశాల తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాశాల చైర్మన్, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం,బియ్యం పంపిణీ

*నకిరేకల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో క్రీ.శే.తాటి లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క సతీమణి తాటి సత్యవతి, కుమారుడు తాటి తకుధరు గారి సహకారముతో లయన్స్ చారిటబుల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, స్వీట్స్, బియ్యము మరియు చీరల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ జోన్ చైర్పర్సన్ రావిరాల అశోకు డిస్టిక్ కమిటీ చైర్మన్ గుమ్ముల రామ్మోహన్ రావు యానాల రజనీకాంత్ రెడ్డి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అండం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి,లయన్స్ క్లబ్ లైన్స్ క్లబ్ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరికలు

*కేతేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని బండపాలెం, ఇనుపాముల, కొండకిందిగూడెం గ్రామాలలో నకిరేకల్ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కేతేపల్లి మండలం బండపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 50 మంది నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాభీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాతంగి అనిత సైదులు, విద్య కమిటిచైర్మన్ మాతంగి విజయ్, సైదులు, నకిరేకంటి సుందర్, మాతంగి భాస్కర్, వంగూరిసుధాకర్ ఉన్నారు.

## మండలి చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*చిట్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆయన వ్యవసాయ క్షేత్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల చైర్మన్‌ను శాలువాలతో సన్మానించి దసరా పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, నాయ కులు గోదుమగడ్డ జలందర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల ఐలయ్య, సిలివేరు శేఖర్, మూబీన్, షీలా సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో గన్ని బ్యాగుల సరఫరా

*చిట్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రాధాన్యత క్రమంలో గన్ని బ్యాగులను సరఫరా చేస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం డిఎం నాగేశ్వర్‌రావు, డిఎస్ఓ శ్రీనివాస్‌తో కలిసి చిట్యాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కుప్పల వద్ద మాశ్చరైజ్ వచ్చేవరకు ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. తూర్పరబట్టి ధాన్యాన్ని రైస్ మిల్లులకు చేరవేసే ముందే శుద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

# ఉపాధీహామిలో నీటి సంరక్షణకు సంబంధించిన పనులను చేపట్టాలి

- పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతులను కల్పించాలి
- గ్రామాలలో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి
- విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు
- ఎంపీడివో ఆజ్మీరా దేవికా





**పెద్దఅడిశర్లపల్లి, అక్టోంబర్ 27, ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ ఉపాధీహామి పథకంలోని రైతులకు అవగాహన కల్పించి వారి భూములలో ఎక్కువగా నీటి సంరక్షణ పనులను గుర్తించాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతులకు సంబంధించిన ఏర్పాట్లును పూర్తి చేసుకోవాలని పీల్డ్అసిసెంట్లు, కార్యదర్శులకు ఎంపీడివో ఆజ్మీరా దేవికా సూచించారు, శుక్రవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ప ంచాయతీ కార్యదర్శులకు, ఉపాధీహామి సిబ్బందికి ప్రత్యేకమైన సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-2025 ఉపాధీహామి పనుల గుర్తింపులో ఎక్కువగా రైతుల భూములలో నీటి సంరక్షణకు సంబందించిన పనులను గుర్తించి భూగర్భ జాలలను పెంచాలని ఆమె అన్నారు, అట్టి పనుల వలన కలిగే ఉపయోగలను రైతులకు తెలియజేయాలని అన్నారు, మండలంలోని 31 గ్రామపంచాయతీలోని వననర్స రీలో మట్టిని సేకరించి పనులను ప్రారంభించాలని అన్నారు, ప్రతి గ్రామపంచాయతీలలో 5000 మొక్కలను పెంచాలని ఆమె తెలిపారు, ప్రతి గ్రామపంచాయతీ నుండి సూమరుగా 50 మంది కూలీలు తగ్గకుండా పనులను కల్పించాలని ఆమె ఆదేశించారు, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులకు సంబందించిన పనుల ఏర్పాట్లును పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు, విధులపట్ల నిర్లక్ష్యం వహించినట్లుయితే సంబందించిన వారిపైన కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు, ఉపాధీహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకొని మండలాలన్ని ముందుకు తీసుకపోవాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపివో మోహన్‌రెడ్డి, ఎపివో శ్రీనివాస్ అన్ని గ్రామాల టిఏలు, కార్యదర్శులు, ఫీల్డ్అసిసెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో ముచ్చటగా మూడవ సారి కారు గెలుపు ఖాయం

## డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గంలో ముచ్చటగా మూడవసారి కారు గెలుపు ఖాయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో ఆలేరులో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. కేసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని అన్నారు. కేసిఆర్ గెలుపుతోనే సంక్షేమ పథకాలు నడుస్తాయని లేని పక్షంలో సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అన్నారు. కాంగ్రెస్ మాటలు పార్టీనే కానీ చేతల పార్టీ కాదని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గెలిస్తే సిలిండర్ రూ.400లకు అందిస్తామని, రైతు షాన్ ఎకరానికి రూ.16వేలు అందజేస్తామని, పెన్షన్ రూ.3,016 చేస్తామని అన్నారు. ఈ నెల 29న ఆలేరులో నిర్వహిస్తున్న కేసిఆర్ ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, సర్పంచ్ సాగర్ల వాణి పరమేష్, ఎంపీటీసీ బోళ్ళ కనకలక్ష్మి నర్సింలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి సురేందర్, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, మాజీ సర్పంచ్ హరినాయక్, కో.ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ షరీఫ్, ఏఎంసీ డైరెక్టర్ మోతీరామ్‌నాయక్, మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు, గంధమల్ల ఉపసర్పంచ్ భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్, నాయకుడు సింగం వెంకటేశం, సీత నారాయణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలమైన ప్రభుత్వాల వైఫల్యాలపు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



**మోత్కూరు, ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం రోజున మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ సమావేశం మెండు శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..గత ఎన్నికల్లో సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని, విదేశాల్లో దాచిన నల్ల డబ్బును తెచ్చి, ప్రతి భారతీయుని ఖాతాలో వేస్తామని, ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా, ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని, అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరంచేసి, ఉన్న ఉద్యోగాలు ఊడే ప్రయత్నం చేసిందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి, గ్యాస్‌పై ఉన్న సబ్సిడి కూడ రద్దు చేసిందని గుర్తు చేశారు. జిఎస్‌టి పేరుతో పన్నులు వేసి నిత్యావసర వస్తువులు సామాన్య, పేద ప్రజలు కొనలేని పరిస్థితి కల్పించిందని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక చట్టాలు రద్దు, ఉపాధి హామీ చట్టం కుదింపు లాంటి ప్రజా వ్యతిరేక విదానాలను అవలభింస్తూ, రైతు, కార్మిక, కూలీలు, కడుపు కొట్టిందని విమర్శించారు. వ్యక్తి గత స్వేచ్ఛను పత్రికల గొంతును నొక్కుతుందని, ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని కుల మతాల మధ్య విభేదాలను సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం, కొన్నేండ్లుగా పోరాడుతున్నా పదేండ్లు అధికారంలో ఉండి కూడా పట్టించుకొని మోడీ సర్కార్, ఎన్నికల ముందు బిల్లు పెట్టీ, వచ్చే ఎన్నికల్లో అమలుచేస్తామనడం ఏమిటని, ప్రశ్నించారు. చిత్తశుద్ది ఉంటే వెంటనే అమలు చేయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి కల్పన నిరుద్యోగ భృతి, పేదలకు ఇండ్లు, రెషన్ కార్డులు, పూర్తిస్థాయి రుణమాఫి, లాంటి అనేక హామీలు ఇచ్చి, అమలు చేయడంలో విఫలమైందనీ విమర్శించారు. గత హామీలు అమలు చేయలేని ప్రభుత్వాలు, కొత్త హామీలతో, ప్రజలను నమ్మించి, మళ్లీ అధికారంలోకి రావాలని, కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలో బిఆర్ఎస్ చూస్తున్నాయని, ఈ ఎన్నికల్లో ప్రజలు చైతన్య వంతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగల రమేష్, శాఖ కార్యదర్శి ఎన్నం వెంకటరెడ్డి, పానుగుల గోపిచంద్, బాసాని సత్తమ్మ, ఎన్నమ్ కళమ్మ, పానుగల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల బాలరాజ్



**భువనగిరి, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు పిట్టల బాలరాజును నియమిస్తూ ఆల్ ఇండియా సేవా అధ్యక్షుడు లాల్జీదేశాయ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మద్దెల జితేందర్ నియామక పత్రాలను అందజేశారు. పిట్టల బాలరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .. 1989లో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తగా 1999లో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా 2001 నుండి సేవాదళ్‌లో మండల జిల్లా, రాష్ట్ర కమిటీ పదవులు చేశారు. 2002లో సేవాదళ్ అకాడమీలో 16 రోజులు గట్ట ప్రభ కర్ణాటక రాష్ట్రంలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఎన్‌టీసీ పత్రం అందజేశారు. జిల్లా చైర్మన్‌గా ఉమ్మడి నల్గొండ జిల్లా సేవాదళ్ తరుపున 2019లో రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా 2023లో రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. 2014లో కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్‌గా పిట్టల సునీతా బాలరాజ్ ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. జరిగే ఎన్నికలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు ముందుండి పని చేసి తెలంగాణ ఇచ్చిన పార్టీ అభినేత్రి సోనియాగాంధీకి బహుమతిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వాళ్ళని కోరారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాలరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, వాడిచ్చెర్ల కృష్ణయాదవ్, మాజీ కో.ఆప్షన్ మెంబర్ సయ్యద్ ముల్తనీషా, తాడూరి నరసింహా, సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్, జంగిటి వినోద్‌కుమార్, గుర్రాల శ్రీనివాస్, గుర్రం శ్రీను, వర్రే నర్సింహా, కాలేరు వినోద్, పార్వతి, మల్లేష్, పాల్గొన్నారు.

# ఈవిఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్‌రూం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**

దేవరకొండ పట్టణ దొంతినేని నర్సమ్మ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి.కర్ణన్, ఎస్‌పి అపూర్వరావుతో కలిసి పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు నల్లగొండ జిల్లా దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన డిఆర్‌సిలో ఈవిఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. డిఆర్‌సి సెంటర్‌లో ప్రచార సామా గ్రి పంపిణీకి ఏ విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు లే అవుట్ ద్వారా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిశీలించారు. నామినేషన్‌లు వేసేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో ఆర్‌డిఓ శ్రీ రాములు, తహాశీల్దార్, సంతోష్, కిరణ్ తదితరులు ఉన్నారు.



# ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వచ్చిన ప్రజానీకం

*గుర్రంపోడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సబకు మండల గులాబీమయమైనది. భారీగా ప్రజలు తరలి వచ్చారు. 15వేల మందితో భారీ ర్యాలీ గుర్రంపోడ్ మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభకు భారీగా ప్రజానీకం తరలి వచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ టిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ బ్రహ్మరథం ప్రజలు పట్టారు. ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ ఎన్నికల ఇంచార్జిలు ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఇస్లావత్ రాంచంద్రనాయక్, గీతకార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, కడారి అందజయ్య యాదవ్ హాజరయ్యారు. గుర్రంపోడ్ మండలంలోని వివిధ గ్రామాల సుమారు 600 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలోని భాగంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గుర్రంపోడ్‌లో హడా విడి చేసింది. 30 రోజుల్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి సమయం వృదా చేయవద్దన్నారు. పోలింగ్ బూత్ వారీగా సమీక్షచేయాలి. భగత్‌ను ఈ నియోజకవర్గంలో తప్పక గెలిపించాలి దాఇనకి అందరూ కలిసి పనిచేయాలి.తెలంగాణ సర్కార్ వచ్చిన తరువాత



చాలా అభివృద్ధి జరిగింది. సిఎం కెసిఆర్ విరామం లేని పోరాటం ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం. ఎవరు ఎన్ని ప్రచారాలు చేసిన ఎన్ని కుట్రలు చేసిన బిఆర్ఎస్ పార్టీ 3వ సారి అధికారం లోకి రావడం ఖాయమన్నారు. వ్యవసాయ రంగంను అన్ని విధాలా ఆదుకుంది తెలంగాణ సర్కారు మాత్రమే. రైతుల కోసం రైతుబంధు, రైతుభీమాను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రైతుల అందరూ కెసిఆర్ పక్షణా ఉండాలన్నారు. తెలంగాణలో గురుకులాలు తెచ్చిన ఘనత కూడా సిఎం దే. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఎంటి. కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు ఓటు వేయాలి. ఎన్నికల తరువాత ప్రతిరేషన్ దుకాణంలో సన్న బియ్యం అందించ నున్న బిఆర్ఎస్ ప్రభుత్వం. తప్పకబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి. బూతు కమిటి సభ్యులు



చాలా జాగ్రత్తగా పని చేయాలి. 54 ఏళ్ళుపాలన చేసిన కాంగ్రెస్‌పార్టీ ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందో చెప్పాలి. నవంబర్ 30 కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించి నాపై పెద్ద బాధ్యత ఉంచాలి. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి అబ్బిడీ కృష్ణారెడ్డి, ఎంపిపిలు మంచికంటి వెంక టేశ్వర్లు బొల్లం జయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మార్కెట్ చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి, జవాజి వెంకటేశ్వర్లు, పిఎసి ఎస్‌లు వైస్, ఎంపిపి వజ్జ ధనుంజయ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## నాగార్జున సాగర్‌లో జయవీర్‌రెడ్డి గెలుపు ఖాయం

*గుర్రంపోడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఓబిసిసెల్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని ప్రజలు జైవీర్‌రెడ్డికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు పదేళ్ళుగా రాష్ట్రాన్ని దోచుకున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదని డబుల్‌బెడ్‌రూమ్,మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం అంటూ మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేశారన్నారు. సాగర్ నియోజవర్గ వ్యాప్తంగా ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కూడా కట్టించలేని ఎమ్మెల్యే భగత్ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఆయన విమర్శించారు. ఐకెసిలో రైతుల ఇబ్బందులు పడ్డప్పుడు,పంట నష్టం జరిగితే పట్టించుకోని ఎమ్మెల్యే భగత్‌కి ఏవిధంగా ఓట్లు వేస్తామని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. సాగర్‌నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి 50వేల భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన జ్యోషం చెప్పారు.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీ లక్ష్యం

### బద్దం సుధీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక

*తిప్పర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

తిప్పర్తి మండల కాశివారిగూడెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ మండల సీనియర్ నాయకులు పాదూరి శ్రీనివాస్‌రెడ్డి ఎంపిటిసి బత్తిని మట్టయ్య గౌడ్,పల్లె ఎల్లయ్య , బొల్లెద్దు అంబేద్కర్, ఎస్‌కె అలీలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ నల్ల గొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వ హించడం జరుగుతుంది. గ్రామంలో ఐదు కుటుం బాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి బద్దం సుధీర్ ఆధ్వర్యంలో చేరారు. గత తొమ్మిది



ఏళ్ళుగా టిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు సంక్షేమ పథకాలు దూరమయ్యారు. పథకాలన్నీ పార్టీ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చి అర్హులైన పేదలకు అన్యాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదల బతుకులు మారుతాయి. రైతులు పేద ప్రజల నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నిండాలంటే మనమంతా కష్టపడి కాంగ్రెస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. గడిచిన ఐదు సంవత్సరాలలో మనకు ఎమ్మెల్యే లేక చాలా ఇబ్బందులను ఎదు ర్కొన్నాం ఐదు సంవత్సరాలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా లేని లోటు స్పష్టంగా కని పించింది. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త నాయకునికి గుర్తింపు ఉంటుంది. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాది ఈవిషయంలో మీకు హామీ ఇస్తున్నామన్నారు. నవంబర్ 30నజరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించుకుందాం. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరీంబి, మండల నాయకులు అలీ, లతీఫ్‌పాషా, ఇస్మా యిల్, అబ్దుల్, మహమ్మద్,అల్లావుద్దీన్, హుస్సేన్, జాకీర్, లతీఫ్, మదర్‌సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అభివృద్ధి చేసిన పైళ్లను మరోసారి ఆశీర్వదించాలి : ఎమ్మెల్యే సతీమణి

*బీబీనగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



భువనగిరి నియోజవకర్గంను ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపంచాలని ఆయన సతీమణి పైల వనిత ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో ఆమె శనివారం ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గడపగడపకు ప్రతి ఇంటికి కేసిఆర్ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, లబ్దిదారులే భారీ మెజార్టీతో గెలిపిస్తారనే ధీమాను వ్యక్తం చశ్రారు. సబ్బండ వర్గాల సంక్షేమం అదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఒకవైపు సంక్షేమం మరోక్కవైపు అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజల కోసం పాటుపడుతున్న ఘనత ఎమ్మెల్యే పైళ్లదేన్నారు. ఈ ప్రాంత ప్రజలు మరోసారి పైళ్లను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. వాడ వాడలో ప్రజలు పైళ్లకు బ్రహ్మరథం పడుతున్నారని, మూడో సారి భారీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, గోళి పింగళ్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, నారగోని మహేష్, ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, పిట్టల శ్యామల, గాదె కవిత, ప్రశాంతి, పొట్ట అంజి, మంగ లింగేష్, ఎలుగల నరేందర్, బొర్ర వెంకట్‌రెడ్డి, ఎండి.మస్తాన్, ఎండి.మోహిన్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, కట్ట బాలమని, నరేష్, జిమ్మిగారి జనార్ధన్, గుదె శ్రీశైలం, లింగం, బింగి చంద్రశేఖర్, నవీన్, సురేష్, సోమ శ్రీనివాస్‌రెడ్డి, నెల్లుట్ల సుధాకర్ తదితరులున్నారు.

## జైవీర్‌రెడ్డితో సాగర్ అభివృద్ధి

### తిరుమలకొండ మోహన్‌రావు

*నాగార్జునసాగర్ అక్టోబర్ 27, ప్రభాతవార్త:*




నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జైవీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని నాగార్జునసాగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పదో వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్‌రావు అన్నారు. శుక్రవారం పైలాన్‌కాలనీలోని కాంగ్రెస్ పార్టీ పథకాలను గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరిలో కాంగ్రెస్ నాయకులు ఓర్సు నరసింహారావు,తిరుపతి వెంకటేశ్వర్లు,దేరంగుల కృష్ణ, అంజమ్మ, రమణమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### .....ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*చందంపేట,27అక్టోబర్,ప్రభాతవార్త:*



దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చందంపేట మండలం మానవత్ తండా గ్రామ పంచాయతీ చంద్రునాయక్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవాని ,మేరమ్మ అమ్మవారి గురి నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీటిసి సలహాదారుడు రమావత్ మోహన్‌కృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షుడు మన్న, వెంకట్‌రెడ్డి, గోపి,మాజి సర్పంచులు పెద్దులు, శంకర్‌నాయక్; వార్డు మెంబర్ చందర్ సింగ్, లోక్య నాయక్, సరియ,పాండు నాయక్, సందీప్, లక్పతియా, సోమ్లా, రామా, బాస్కర్, కొండల్, భాను, భాస్కర్, వంశి, మల్లేష్, సైదులు, రాఘవేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే కారు గుర్తుకు ఓటు బ్యాంక్

## దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్

*కొండమల్లేపల్లి 27 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి ఇంటింటికి పకడ్బందీగా అమలవుతున్న సంక్షేమ పథకాలే కారు గుర్తుకు ఓటు బ్యాంక్ అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలం వాడిత్య తండా, గాజినగర్, చింతచెట్టు తండా, కోల్‌ముంతల్ పహడ్, రమునిగుండ్ల తండా, కొత్తబావి, కెశ్య తండా, గుర్రపు తండా, దంజిలాల్ తండా, గాన్య నాయక్ తండా, అంగోతు తండా, చెన్నారం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోటీకి ఎవరిని నిలబెట్టాలనే సందిగ్ధతలో కాంగ్రెస్ రాజకీయ ప్రత్యర్థి పేరును ఖరారు చేయడంలో అంతర్మథనంలో ఉన్నారని ఆయన అన్నారు. దేవరకొండలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ వల్లే జరిగిందని, ఇకపై కూడా అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి నిత్యం ప్రజ లకు అందుబాటులో ఉం డే నేను ఎప్పుడు ప్రజల సంక్షేమ అభివృద్ధి కోస మే పాటు ప డు తు న్నానని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బిఆర్ఎస్ మెనిఫెస్టో అని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి ధీమా పథకం కింద రూ.5 లక్షల భీమా, తెలంగాణ అన్నపూర్ణ పథకం పేరుతో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం, ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేయడం జరుగుతుందని అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు, రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16000 వేలకు పెంపు, మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16000 ఇవ్వడం జరుగుతుందన్నారు. సౌభాగ్య లక్ష్మి



పథకం కింద అర్హులైన ప్రతి మహిళకు రూ.3016 భృతి, అర్హులైన వారికి రూ.400లకే గ్యాస్ సిలిండర్, అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య లక్ష్మి పెంపు ఆరోగ్య లక్ష్మి రూ.15 లక్షలకు పెంచడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్య, వైద్యం, తాగునీళ్లు, సాగు నీళ్లు, విద్యుత్ రంగాలు గణనీయంగా అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన గాయాలను ప్రజలు అప్పుడే మరిచిపోరని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన బాధలు, కష్టాలు ప్రజలకు తెలుసు అని, అప్పుడే వాటిని మరిచిపోయి ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారనుకోవడం అత్యాశ అని అన్నారు. గత తొమ్మదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ాయకులు బిల్యానాయక్, జడ్పిటిసి సలహాదారుడు యుగేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దస్రునాయక్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు తులసిరామ్, గ్రామాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరొకసారి కెసిఆర్ ప్రభుత్వానికి పట్టం కట్టాలి

## ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రజా ఆశీర్వాద యాత్రకు భారీ స్పందన

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ అభివృద్ధి భారతరాష్ట్ర సమితి(బిఅర్ఎస్)తోనే సాధ్యమని, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటూ తిరిగి రాబోయే ఎన్నికల్లో మరొకసారి కెసిఅర్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని మిర్యాలగూడ నియోజకవర్గ బిఅర్ఎస్ అభివృద్ధి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం భాస్కర్‌రావు ఎన్నిల ప్రజా ఆశీర్వాదయాత్ర మిర్యాలగూడ మండలంలోని బాదలాపురం, అవంతీపురం, యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లితండా, ఉట్లపల్లి, తక్కెళ్లపాడ్ గ్రామాల్లో ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన



మాట్లాడుతూ అయా గ్రామాల్లో గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తిరిగి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అయనకు ప్రజలను అనూహ్యస్పందన లభించింది. పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ అధ్వర్యంలో సుమారు వెయ్యిమంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అయన వెంట ఎంపిటిసి పాశం హైమావతి, ఉపసర్పంచ్



ఎల్లమ్మరామయ్య,శేఖర్‌లున్నారు. అదే విధంగా యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన 100మంది వివిధ సామాజిక వర్గాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఅర్ఎస్‌లో చేరారు. రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో బిఅర్ఎస్‌లో చేరిన వారందరికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గులాభి కండువాలు వేసి స్వాగతించారు. అయన వెంట పిఎసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, ఉసర్పంచ్ సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు చిమట అంజనేయులు, బిఅర్ఎస్ నాయకులు చిమట ఎర్రయ్యయాదవ్, కొండేటి రవి, నాగేందర్, వీరేశంలున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, వైస్ఎంపిపి అమరావతి సైదులు, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబు, బిఅర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంపిటిసి పాశం హైమావతి, సర్పంచులు దుగ్యాల వెంకన్న, దొండరామరాజుయాదవ్, అల్జెండర్,మాజీ ఎంపిటిసి జెట్టి లింగయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు పద్మయ్య,వీరయ్యముదిరాజ్, నాయకులు టి.కోటేశ్వర్‌రావు, బత్తుల వీరస్వామియాదవ్, బాలకృష్ణ, వీరయ్య,వీరేపల్లి సైదయ్య, రామయ్య, లచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మళ్లింపుకు సహకరించాలి

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

నవంబర్ 3 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నందున పట్టణ పరిధిలో ట్రాఫిక్ అంక్షలకు ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య, డిఎస్పి వెంకటగిరిలు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఈదులగూడలో ట్రాఫిక్ మళ్లింపు తీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరించే క్రమంలో దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా అర్డీఓ కార్యాలయం పరిధిలోని వంద మీటర్ల పరిధిలో 144సెక్షన్ అమల్లో ఉం టుం దన్నారు. అదే విధంగా పది రోజుల పాటు ఈదులగూడ చౌరస్తా నుంచి పట్టణంలోకి భారీ వాహనాలకు అనుమతి ఉం డ ద న్నారు. ప్రజలు ట్రాఫిక్ మ ళ్లింపుకు సహ కరిం చాలని కోరారు. ఈ సమావేశంలో సిఐలు రాఘవేందర్, ఎ.నర్సింహ్మారావు, ఎస్ఐ శ్రీనునాయక్‌లున్నారు.






## క్షయ వ్యాధికి సంబందించిన పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*పెద్దవూర, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

క్షయ వ్యాధికి సంబందించిన పరీక్షలను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా.నగేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి సంబందించి ఎక్స్ రే, తెమడ, రక్తపరీక్షలు నిపుణులచే చేయబడును. ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. దగ్గు, జ్వరం, బరువుతగ్గడం, బిపి, షుగర్, హెచ్ఐవి, ఉన ్నటువంటి పేషంట్స్ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించడం సరైంది కాదు: శంకర్‌నాయక్

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించడం సరైంది కాదని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక రాజీవ్‌భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రైతుబంధు నవంబర్ 2వ తారీకు లోపు ఇవ్వాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లడగా అ మాటలను వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 15వేల రైతుబంధు ఇస్తామంటూ ఇప్పటికే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. అసత్య అరోపణలతో ఓట్లను దండుకునేందుకు బిఅర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, పిసిసి డెలిగేట్ సభ్యులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అరిఫ్, మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, కాంతారెడ్డి, నాయకులు అవుల బక్కారెడ్డి, ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగియుండాలి:అర్డీఓ చెన్నయ్య

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 27 ప్రభాతవార్త*

ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పిఓ,ఎపిఓలు పూర్తి అవగాహన కలిగియుండాలని మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య కోరారు. శుక్రవారం పట్టణంలోని కెఎన్ఎం డిగ్రీకళాశాలలో పిఓ,ఎపిఓలకు నిర్వహిస్తున్న శిక్షణలను సందర్శించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారులు పాటించాల్సిన నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హరిబాబు, ఎంఇఓ బాలాజీనాయక్,వివిధ మండలాల తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, మాస్టర్ ట్రైనీలు తదితరులు పాల్గొన్నారు.



# ల్యాబ్ టెక్నీషియన్ వేతన అవకతవకలపై ప్రాథమిక విచారణ

**పెన్‌పహాడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించాల్సిన ల్యాబ్ టెక్నీషియన్ కె. సత్యనారాయణ విధులు నిర్వహించకుండానే విధులకు ఎగనామం పెట్టి 11 నెలల వేతనాన్ని స్వాహా చేశారని సూర్యాపేటకు చెందిన శ్రీదర్ అనే వ్యక్తి ఈ నెల 16న డిఎంహెచ్ఓకు పిర్యాదు చేయడంతో డిఎంహెచ్ఓ కోటాచలం తోపాటు ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాహితీ, డాక్టర్ వెంకటరమణ శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కె. సత్యనారాయణ అనే లాబ్ టెక్నిషియన్ జనవరి 27 2022న విధుల్లో చేరడం జరిగిందని 24 ఆగస్టు 2023 వరకు 19 నెలలు విధులు నిర్వహించాల్సి ఉండగా విధులకు హాజరుకాకుండా సిబ్బంది, కొందరు అధికారుల సహాయంతో విధులకు హాజరు కాకపోవడం వాస్తవమేనని ఎన్ని నెలలు హాజరు కాలేదో విచారణ చేపట్టామని ల్యాబ్ టెక్నిషియన్ నెలకు రూ.77 వేల వేతనం పొందే వాడని ప్రస్తుతం ఇక్కడ నుండి బదిలీపై వెళ్లి హైదరాబాద్ నారాయణగూడ లోని ఐపీఎల్లో విధులు నిర్వహిస్తున్నారని తాను ఇక్కడ విధులు నిర్వహించినప్పుడు అవకతవకాలు పాల్పడిన అతనితోపాటు అప్పుడు విధుల్లో ఉన్న సిబ్బంది, అధికారులు



డిప్యూటి డిఎంహెచ్ఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎక్స్ డిడిఓ హర్షవర్దన్, సీనియర్ అసిస్టెంట్ రోహిణి, డాక్టర్ మణిదీప్, డాక్టర్ స్రవంతిలపై విచారణ చేయడం జరిగిందని తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాదికారులకు అందిస్తామని అవకతవకలకు పాల్పడిన వారిపై ఉన్నతాదికారులు చర్యలు తీసుకుంటామని అన్నారు. విచారణ చేపట్టిన అధికారులు ఎంత మేరకు స్వాహా జరిగిందో చెప్పకపోవడం గమనార్ధం మరో వారం రోజుల్లో చర్యలు ఉంటాయని అదికారులు తెలిపారు. ఏమి చర్యలు చేపట్టనున్నారో వేచి చూడాల్సిందే.

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

**ఆలేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య బీఆర్ఎస్ పార్టీ పట్టన అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిదిలోని మొదటి వార్డులో ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పిలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సునీతను అత్యదిక బారీ మెజార్టితో గెలిపించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మల్లేస్, సారాబ్ సంతోష్, మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కౌన్సిలర్ బేతి రాములు, జూకంటి ఉప్పలయ్య, రమణరెడ్డి, చింతకింది మురళి, మదర్, చిమ్మి శివమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలి సీపీఎం పార్టీ డిమాండ్

**పెన్‌పహాడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో పిహెచ్‌సీలో ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్ 2 గా పనిచేస్తున్న సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతికల్లో వార్తని స్పందిస్తూ 11 నెలల నుండి విధులకు హాజరు కాకపోగా 10 లక్షల రూపాయలు డ్రా చేసి ప్రజాధనాన్ని లూటీ చేసినటువంటి అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చర్యలు ఉద్యమం చేస్తామని అన్నారు. తూతూ మంత్రంగా విచారణ కాకుండా సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## నియంతృత్వ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలి

**నాగారం 27 ప్రభాతవార్త**



నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక కన్వీనర్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సు యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధిక ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓటు రూపంలో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వినాయకరెడ్డి, లక్ష్మినారాయణ, గోవర్ధన్, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలపతిరావు, నాయకులు డేవిడ్‌కుమార్, నాగయ్య, సైదులు, పిడిఎస్‌యు

## గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

**పెన్‌పహాడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



టీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకు అందిస్తామని సర్పంచ్ దరావత్ రేచల్ నాగేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జలమాలకుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని జిల్లాని అభివృద్ధి చేసిన ప్రధాత రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని మూడవ సారి గెలిపించి టీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన మ్యానిఫెస్టో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దరావత్ దేవుల, ఉపసర్పంచ్ సునావత్ రవీందర్, దరావత్ లక్ష్మన్, జానకిరాములు, కిషన్, రాములు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేట మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఆలేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఇటీవల చేసిన సేవలు, ఏఐసీసీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులకు ఆకర్షితులై ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట మాజీ ఉపసర్పంచ్ వట్టిపల్లి శ్రీనివాస్ అయిలయ్య సమక్షంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, ఆరు గ్యారెంటీ కార్డు సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లి ఓటరుకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేయాలని ఐలయ్యను అత్యదిక బారీ మెజారిటితో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్ధిరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## జన గర్జన సభకు తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



సూర్యాపేట నియోజకవర్గ బిజేపీ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు గెలుపు కోరుతూ ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జన గర్జన సభకు శుక్రవారం మండలం నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేణులు బారీగా తరలివెళ్లారు. మండల పరిదిలోని దూపహాడ్ గ్రామ అద్యక్షులు ఆర్తి సతీస్, ప్రధాన కార్యదర్శి గోపగాని కృష్ణ ఆధ్వర్యంలో గ్రామం నుండి సభకు బారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఖాయమని అన్నారు. సభకు వెళ్లిన వారిలో గోపగాని గురవయ్య, మాతంగి సైదులు, మద్దెల జానమ్మ, మీసాల బక్కమ్మ, మేకల వెంకన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సభకు తరలిన కార్యకర్తలు

**మోతె, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



సూర్యాపేటలో బిజెపీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జనగర్జన సభకు ముఖ్యఅతిథిగా అమిత్‌షా హాజరు కావడంతో శుక్రవారం వివిధ వాహనాలలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వెగ్గలం పరిపూర్ణాచారి, ఉపేందర్, సురేష్, అరవింద్, సంపత్, సంతోష్, శ్రావన్, శ్రీను, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీలోకి గౌడ సంఘం నాయకులు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీసీ గౌడ కమ్యూనిటీ కార్యకర్తలు 100 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపీ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువాను కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బహుజనుల బతుకులు మారుతాయని రెండు పర్యాయాలు బిఆర్ఎస్‌ను గెలిపించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. జగదీష్‌రెడ్డి అరాచకాలు అరికట్టాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన గుణగంటి జనార్దన్ ఆధ్వర్యంలో బెల్లంకొండ వెంకన్న, ఆకుల సైదులు, గుణగంటి సైదులు, మారం వెంకన్న, బెల్లంకొండ గురువయ్య, ఆకుల నాగయ్యతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులుయాదవ్, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# భర్త పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని భార్య, కూతురు విస్తృత ప్రచారం

భువనగిరి ప్రభాతవార్త:

ఎన్నికలు మరికొద్ది రోజుల్లో ఉన్న నేపథ్యంలో అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ఆయన భార్య వనితా రెడ్డి, కూతురు మన్విత రెడ్డిలు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో భువనగిరి పట్టణంలో ఇంటింటికి తరిగి ప్రచారం నిర్వహించారు. రెండుసార్లు భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికే దక్కుతుందని, మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ మూడోసారి కూడా అధికారంలోకి వచ్చి కెసిఆర్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చెప్పటడం కాయమన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తారని తద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెడతారి ఎమ్మెల్యే భార్య వనిత రెడ్డి అన్నారు. మా నాన్నను గెలిపించడమే కాదు, భారీ మెజారిటీతో గెలిపించాలని, అనంతరం భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి సమస్యను తాను దగ్గరుండి నాన్నకు చెప్పి పరిష్కరిస్తారని ఎమ్మెల్యే కూతురు మన్విత రెడ్డి ఓటర్లుకు హామీ



ఇస్తున్నారు. మన్వితారెడ్డి పట్టణంలోని 21, 24వ వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్దుర్తి రఘునాథ్, వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నర్సిరెడ్డి మల్లేశం, అమర్ తదితరులు పాల్గొన్నారు. వనితా రెడ్డి భువనగిరి మంలలం, నమాజ్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట పార్టీ నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎంపీటీసీ కమ్మలపల్లి ఆంజనేయులు, బబ్బురి రమేష్, బాల మల్లేష్, కొండాపురం సుధాకర్, వెంకటేశం, మల్లేశం, భక్తిని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### -మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు

భువనగిరి ప్రభాతవార్త:

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు అభ్యర్థిగా భావిస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మండలంలోని తాజ్‌పూర్, హన్మాపురం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రధాన కూడలి వరకు చేరుకున్నారు. వారితోపాటు మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, టిపిసిసి డెలికేట్ నెంబర్, తంగెళ్ళపల్లి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తూ మార్పుని కోరుకుంటున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ సంతోషంగా లేరని, కుటుంబ పాలనని గద్దె దించే సమయం వచ్చిందని ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. స్థానికుడైన నాకు అవకాశం ఇస్తే



భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని తెలియజేసారు. అనంతరం తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ నాగయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆదినారాయణ ద్వారా కుంభం నాయకత్వంలో వార్డు మెంబర్‌తో పాటు మరో 20 మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. హన్మాపురం గ్రామంలో వివిధ పార్టీల నుండి 40 మంది కాంగ్రెస్‌లోకి చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోతిరాంతండా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి చేరికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ ఈ పదేళ్ల పాలనలో నిరుద్యోగులను నిండా ముంచారని బీర్ల ఐలయ్య ఆరోపించారు. శుక్రవారం తుర్కపల్లి మండలం మోతిరాంతండా గ్రామం నుండి సుమారు 200 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మాజీ సర్పంచ్ దారావత్ నర్సిమా, ఉప సర్పంచ్ లునవత్ నరేందర్, బీజేపీ పార్టీ నుండి సీనియర్ నాయకులు దారావత్ మహిపాల్ నాయక్, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్యని గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, డీసీసీ ఉప అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, డీసీస ప్రధాన



కార్యదర్శి కొమిశెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనవత్ మోహన్ బాబు, మండల ఉప అధ్యక్షులు రాజా రామ్ నాయక్, జిల్లా కిషన్ సెల్ ఉప అధ్యక్షులు ఏడ్ల చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వినోద్ నాయక్, మండల కార్యదర్శి ధారవత్ సురేష్ నాయక్, మండల సీనియర్ నాయకులు ధారావత్ బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి సునీత గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ

మోటకొండూరు ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మూడోసారి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం చాడ నుండి బైక్ ర్యాలీని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చామల ఉదయ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించి చందేపల్లి, వట్టూరు మీదుగా మండల కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చౌరస్తా నుండి బైక్ ర్యాలీ గుట్టకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూర్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆరు గ్యారంటీలపై ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుగ్గ శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, భూమండ్ల నరేందర్, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, వెంకటేష్, బాల్ద సిద్ధులు, భూమండ్ల బంగారి, బాల్ద రాజు, బుగ్గ సిద్ధులు, బుగ్గ శ్రీకాంత్, దయ్యాల పాండు, జీవలికపల్లి రాములు, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుర్కపల్లి గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రాంపూర్ తండా, సంధ్య తండాలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్, ధనవాత్ మోహన్ బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, కిషన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు, మహిళా అధ్యక్షురాలు, యూత్ అధ్యక్షులు బాలు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాలు నాయక్, నరేష్ నాయక్, సుమన్ నాయక్, సురేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో యువకులు, పెద్దలు మహిళలు భారీ ఎత్తున పార్టీలోకి రావడం జరిగింది. వీరికి రామాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు, ఉపాధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్, శంకర్ యూత్ అధ్యక్షులు కృష్ణ కలిసి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ సగౌర్వంగా యువకులను, కురుమ సంఘం నాయకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కలేపెల్లి బిక్షపతి, కురుమా సంఘం నాయకుడు బండ చంద్రయ్య, యువకులు ఒగ్గు సురేష్, కుండే శివకుమార్, కుండే శేఖర్, కలేపెల్లి అనిల్, కలేపెల్లి శ్రీకాంత్, ఎగ్గిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏవో సుజాత

మోటకొండూర్, ప్రభాతవార్త :



మోటకొండూర్ మండల కేంద్రంలోని వంగపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారిని సుబ్బురి సుజాత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం మధ్యదళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. వరి ధాన్యం స్వచ్ఛత పరిణామాల గురించి రైతులకు వివరించారు. అనంతరం ధాన్యంతో తేమ శాతాన్ని కొలిచి, తూకం చేసే ప్రక్రియను పరిశీలించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం ధర రూ.2,203 సాధారణ వరి ధాన్యం ధర రూ.2,183 మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఏఈవో సంధ్య సెంటర్ ఇంచార్జ్ భూముండ్ల, బంగారు, రైతులు పాల్గొన్నారు.

# రైతుబంధుపై కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నేరేడుచర్లలో బిఆర్ఎస్ రాస్తారోకో

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

రైతుబంధుపథకం నిలిపివేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండలకేం ద్రంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు ఆ గ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో చేసి ట్రాఫిక్‌ను స్థంభింపజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబు పాటు పలువురు మాట్లాడుతూ రైతుబంధు, దళితబంధు, బిసిబంధు పథకాలు నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం దారుణమని పేర్కొన్నారు. కాం గ్రెస్ పార్టీకి రైతుల పట్ల ఏపాటి ప్రేమ ఉన్నదో



వెల్లడవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి మోసపూరిత కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్నారు. ఈ రాస్తారోకోలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబు, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, సింగిల్ విండో చైర మ్న్ల అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, నాయకులు ఎల్లబోయిన లింగయ య్య, చిత్తలూరి సై దు లు, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, పాషా, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సోమగాని మురళి, సర్పంచ్‌లు పల్లెపంగు నాగరాజు, తాటికొండ అమృతారెడ్డి, పేరబోయిన వీరయ్య, వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి మల్లయ య్య, రాములు, నారాయణ, భరత్, శేఖర్, నాగరాజు, రాజేష్, గిరి, సీతారాములు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్‌ను ఓడిద్దాం

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

రాబోయే ఎన్నికల్లో మతోనా మ్రద బిజెపి, అవినీతి బిఆర్ఎస్ పార్టీలను ఓటు హక్కుతో తరిమికొడదామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మి క సంఘం .జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. నేరేడుచర్ల మండలం సిపిఐ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మద్య వైషమ్యాలను సృష్టించే బిజెపి రాష్ట్రా న్ని దోచుకుతింటున్న బిఆర్ఎస్ పార్టీలను ఓడించి సెక్యులర్, ప్రజాస్వా మ్య, లౌకికవాద శక్తులకు పట్టం కట్టాలని అన్నారు. దేశంలో బిజెపిని తరిమికొట్టేందుకు ఇండియా కూటమి రాష్ట్రంలో బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంల కూటమితో పోటీ చేసే నాయకులను గెలిపించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో మునుగోడును సిపిఐ పార్టీకి కేటాయిస్తేబిసిఅభ్యర్థినిపోటీకి



నిలిపి గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు రావుల సత్యం, కత్తి శ్రీనివాసరెడ్డి

## ముస్లిం మైనార్టీ అభివృద్ధికి కృషి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఉస్మానియా మస్జీదులో ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ మైనార్టీ నాయకులతో కలిసి ఆయన నమాజ్ చేసి అనంతరం దువా ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో షాదీఖానా, కబరస్తాన్‌ల నిర్మాణంలు చేశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంపేద ముస్లిం యువతుల వివాహానికి రూ.లక్ష 116లు ఆర్థిక సహాయం ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాలను, కులాలను సమానంగా ఆదరించే లౌకిక వాద బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు షఫీ, బాజిఉల్లా, ఇమ్రాన్,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు చోరీ, రూ.20 వేల నగదు అపహరణ

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని నర్సయ్యగూడెంలో తాళంవేసి ఉన్న ఇంటిలో దొంగలు పడి బంగారం, నగదు దోచుకెళ్లిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. నేరేడుచర్ల ఎస్ఐ కథనం ప్రకారం నర్సయ య్య గూడెంలో నివాసం ఉంటున్న పెద్ది అప్పిరెడ్డి కనకమ్మ దంపతులు ఈనెల 23న ఇంటికి తాళం వేసి పట్టణంలోనే మరో చోట రామగిరిలో ఉంటున్న చిన్న కూతురి ఇంటికి దసరా పండుగ కోసం వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో 3 తులాల బంగారు గొలుసు, రూ. 20వేల నగదు దోచుకెళ్లినట్లు తెలిపారు. బాధితుడు అప్పిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దరా య్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చరా

**- ప్రధాన రహదారిపై గుంతతో ఇబ్బంది పడుతున్న ప్రయాణీకులు, ప్రజలు**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీ పరిదిలోని మిర్యాలగూడకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎన్ఎస్‌పి కాలువ బ్రిడ్జి వద్ద ఒక పెద్ద గుంత ప్రమాదకరంగా ఉంది. హుజూర్‌నగర్– మిర్యాలగూడ రహదారి విస్తరణలో భాగంగా ఆర్ అండ్‌బి అధికారులు రోడ్డును తవ్వి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసి రోడ్డు వేశారు. కానీకల్వర్టు వద్ద ఉన్న పెద్ద గుంతను పూడ్చకుండా పట్టించుకోకుండా వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం వలన ఏర్పడిన గుంత వల్ల వాహనదారులు, ప్రయాణీకులు ప్రతిరోజు చాలా ఇబ్బందులు పడు తున్నారు. ఈమిర్యా లగూడ రహదారి నుండి వ్యవసాయ మార్కెట్, సివిల్ సప్లయ్ గోదాం, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే దారి ఇదే కావడం, నిత్యం అనేక లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు తిరిగే వీధి ఎప్పుడు రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు ఆగిపోయి ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.






## దుర్గాదేవి సన్నిధిన సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు అక్టోబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, పారాయణములు, హారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ఆదరించడం, సహాయం చేయడంలో జయమ్మ సేవ గొప్పది

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*



పేద ప్రజలను ఆదరించి సహాయం చేయడంలో సిపిఐ నాయకురాలు ఎల్లావుల లింగయ్య సతీమణి దివంగత ఎల్లావుల జయమ్మ సేవ గొప్పదని ఎమ్మెల్యే య్య శానంపూడి సైదిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లావుల జయమ్మ మృతదేహాన్ని సందర్శించి ఆమె మృతదేహంపై పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నమ్ముకున్న పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా జీవితాంతం పేద, బడుగు వర్గాల అభ్యున్నతిలో ఆమె పాత్ర ఎంతో ఉందన్నారు. జయమ్మ మృతి సిపిఐ పార్టీకి, పేద ప్రజలకు తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, నాయకులు పాలకూరి బాబు, ఉస్తేల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, ధూళిపాల ధనుంజయనాయుడు, అట్లూరి హరిబాబు, మామిడి వెంకయ్య, పల్లె వెంకటరెడ్డి, అజీజ్‌పాషా, నాగారపు పాండు, పానుగంటి పద్మ, జడ శ్రీనివాస్, జక్కుల వీరయ య్య, బెల్లంకొండ అమర్ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నిరసన తెలియజేస్తాం: వీరేశం

*ఆలేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



ఈ నెల 29న ఆలేరులో జరిగే సీఎం కేసీఆర్ సభలో సీఎం ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటింపజేయాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరులోని వైఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇతర ప్రాంతానికి తరలివెళ్లిన మెడికల్ కాలేజ్‌ను, వంద పడకల ఆసుపత్రిని తిరిగి నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఆలేరుకు తీసుకురావాలన్నారు. ఆలేరుకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఇతర ప్రాంతానికి ప్రాధాన్యత కల్పించడం సరైంది కాదన్నారు. ఆర్. జనార్ధన్, చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, ఎండీ సలీం, ఖుర్షీద్ పాషా, కామిటి కారి అశోక్, బాంబే రవి, బేజాడి కుమార్, తుంగ కుమార్, గ్యార నరేష్, పంగ రవి, అంజి బాబు, కృష్ణయ్య, ఆంజనేయులు, చంద్రయ్య, మంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఐక్యవేదిక సభను జయప్రదం చేయండి

చింతలపాలెం అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఈనెల 29న హుజూర్‌నగర్‌లో జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక సభను జయప్రదం చేయాలని మలిదశ ఉద్యమకారులు నగేష్ రాథోడ్అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాటా్లడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమం కోసం పాటుపడిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, సానుభూతిపరులు, కళాకారులు, ఉద్యమాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన సోషల్ మీడియా వారధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణ, న్నికల్లో పోషించవలసిన పాత్ర, ఉద్యమకారుల సంక్షేమంకోసం హామీలు తదితర విషయాలపై చర్చించడం కోసం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ ఐక్యవేదిక సభను తెలంగాణ మలిదశ



ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వేములూరి రంగాచారి, అడ్వకేట్ నగేష్ రాథోడ్, దొడ్డ నర్సింహారావు, చిలకరాజు అజయ్, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, షేక్ గులాం హుసే ్సన్, శ్రీకాంత్, నాయకులు అమరబోయిన శ్రీనివాస్, షేక్ మతీన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంలు, పెయిడ్ న్యూస్‌పై మీడియా ప్రతినిధులకు అవగాహన

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఓటు వేసే ఈవిఎంలపై అలాగే పెయిడ్ ఆర్టికల్స్ ప్రచురణ, ప్రచారాలపై శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, స్టేట్ లెవల్ మాస్టర్ ట్రెనర్ రమేష్‌లు మాట్లాడుతూ ఎంసిఎంసి, ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్ అనేవి ఎన్నికల సంఘం నియమావళికి లోబడి ఉండాలన్నారు. ఏ రాజకీయ పార్టీ లేదా,



ప్రతినిధికి సంబంధించిన పెయిడ్ ఆర్టికల్ రాసేటపుడు ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. సోషల్ మీడియా ప్రతినిధులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్ట్‌లు పెడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఎవరైనా నిబంధనలకు లోబడి భావ ప్రకటన స్వేచ్ఛను ఉపయోగించుకోవలసి ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో డిటి కమలాకర్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొనా ్నరు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

### - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుంచేందుకు లక్ష్యంగా కృషి చేస్తానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేళ్లచెరువు ముస్లిం బజార్, చెరువుకట్ట బజార్‌లకు చెందిన 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు ఆ పార్టీకి రాజీనామా చేసి రషీద్ ఆధ్వర ్యంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో ఈద్గా, కబరస్తాన్, షాదీఖానా, రహదారుల నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాల



నూతన భవనాలు వంటి ఎనో ్న అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నికైన దగ్గర నుండి అమలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న మైనార్టీలకు పకా ్క ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ఈసారి అధికారంలోకి రాగానే కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా సమాజంలో మార్పు కోసం యువత నడుం కట్టాలని అలాంటి యువత అభివృద్ధికి మద్దతు పలికి తన ఎన్నికకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో లాలు, ఆటోజాని, మదార్‌సాబ్, బషీర్, బాబు, రఫీ, ఫిరోజ్‌ఖాన్, రియాజ్, యూసఫ్‌బీ, ఫర్జానా, సుభానీ, సాబెరా, జరీనా, రియానా తదితరులున్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గౌడ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది కెఎల్ఎన్.ప్రసాద్ అన్నారు. హుజూర్‌నగర్‌లో జరిగి గీత కార్మికుల, గౌడ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గీత కార్మికులకు లైసెన్స్‌లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. హుజూర్‌నగర్‌లో 55 మందికి లైసెన్స్‌లు ఇప్పించామని, మరో 80 మందికి ఎన్నికల అనంతరం ఇప్పి ంచేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికులకు ఎక్ ్సగ్రేషియా వెంటనే ఇప్పించేందుకు కృషి చేయడంతోపాటు ఏదైనా ప్రమాదం జరిగితే గీత కార్మికులకు రూ.15వేలు ఇచ్చి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ ఎరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న కెఎల్ఎన్.ప్రసాద్ కొనియాడారు. టిపిఎస్



లైసెన్స్‌లు అన్ని గ్రామాల్లో పునరుద్దరించుకొని గౌడ గీత సొసైటీ ఎలక్షన్లకు గౌడ్‌లు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తండు ఉపేందర్‌గౌడ్, సోమగాని రామ్మూర్తిగౌడ్, బాలబోయిన సత్యనారాయణగౌడ్, దొంతగాని వెంకటేష్‌గౌడ్, రామన్నగౌడ్, బుచ్చిబాబుగౌడ్, గుండు రమేష్‌గౌడ్, కాకి శ్రీధర్‌గౌడ్, వల ్లపుదాసు కృష్ణగౌడ్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పులి పాపయ్యగౌడ్, చెనగాని సైదులుగౌడ్, బంటు సైదులుగౌడ్, వల్లపుదాసు రాములుగౌడ్, కుక ్కడపు నరేష్‌గౌడ్, కాసాని సతీష్‌గౌడ్, పండ్ల నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు జరిగే (29.10.2023) మలిదశ ఉద ్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయ ప్రదం చేయాలని మలిదశ ఉద్యమకారులు దొడ్డ నర్సింహారావు, చిలకరాజు అజయ్‌కుమార్, న్యాయవాది నగేష్ రాథోడ్‌లు అన్నారు. నియోజకవర్గ సమస్యలమీద ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో చర్చించనున్నట్లు వారు తెలిపారు.వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని



గెలిపించాలని కోరారు. నాయకులు లక్ష్మీనర్సు, వెంకన్న, వీరయ్య, నారాయణ, రామనర్స మ్మ, లతీఫ్, జానీపాషా, కాల్వ వెంకటేశ్వర్లు ్ల, వెంకన్న, పచ్చిపాల ఉపేందర్, గోరు వెంకన్న,మంగమ్మ, సాయి పాల్గొన్నారు.

## రైతుబంధుపై కాంగ్రెస్, ఉత్తమ్‌ల మాటలు వక్రీకరించడం అమానుషం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త



రైతుబంధు, దళిత బంధు పథకాలపై ఉత్తమ్ కాంగ్రెస్ పార్టీ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించడం అమానుషమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని సోమారంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్య కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఎలక్షన్ కమీషన్‌ను కలిసి నవంబర్ 3 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండే అవకాశం లేనందున రైతుబంధు, దళిత బంధు తదితర పథకాలను నవంబర్ 2లోపే వాటికి నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారే తప్ప పథకాలను నిలుపుజేయాలని ఎక్కడ అనలేదని అవగాహన లేని స్థానిక ఎమ్మెల్ ్యే సైదిరెడ్డి ఓటమి భయంతో రైతులను, ప్రజలను రెచ్చగొట్టేందుకు రాస్తారోకోలు, ధరా ్నలు చేస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు బిఆర్ఎస్‌ను ఓడించడం ఖాయమని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేఅన్నారు. ఈ సమావేశంలో నాయకులు బచ్చలకూరి ప్రకాశ్, యూత్ అధ్యక్షులు రవి, నాయకులు ప్రవీణ్, సత్తార్, మామిడి శ్రీను, జయకర్, సంజీవరెడ్డి, విజయ్, వెంకటేశ్వర్లు, భుజంగరావు, జమ్మయ ్య, సామేలు, మహ్మద్, పకీర్, పెండెం వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి


మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 31న సిఎం కెసిఆర్ హాజరుకానున్న నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని వైదేహివెంచర్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పట్టణ నాయకులు, ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సభకు మిర్యాలగూడ పట్టణం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, మదార్‌బాబా, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు ,బిఆర్ఎస్ వార్డు ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జన సభకు బయలుదేరిన బిజెపి నాయకులు

నాగారం 27 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం తలపెట్టిన బిజెపి జన గర్జన సభకు నాగారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నర్సయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియో జకవర్గంలో స్థానికులకే పట్టం కట్టాలని స్థానికేతరులను త రిమికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నాయని అన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో శాగంటి వీరభద్రయ్య, సత్తయ్య, ఏలెందర్, శోభ, ఉప్పలయ్య, సోమశేఖర్, దశరథ, గోపి, శేఖర్, లింగయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటి పథకాలతో అధికారం ఖాయం





## – ప్రజా చైతన్యయా త్రలో చల్లమల్ల

*మునుగోడు అక్టోబర్ 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా శుక్రవారం మండల పరిధి లోని కిష్టాపురంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో కుడిచేతో్త ఇచ్చినట్టే ఇచ్చి సబ్సిడీ పేరుతో కోత పెట్టి ఎడమ చేత్తో బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుంటుందని విమర్శించారు. గా ్యస్‌బండకు నమస్కరించి ఓటు వేయమని చెప్పిన కెసిఆర్ రూ.400లకు గ్యాస్ ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ భర్తీ లేకపోవడంతో విదా ్యర్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని, వారి ఉసురు కెసిఆర్‌కు తగలక మానదన్నారు. నిరుదో ్యగుల ఆవేదనలు పట్టింపులేని బిఆర్ఎస్ ప్రభుత ్వంను గద్దె దించేంత వరకు యువకులు పోరాడాలన్నారు. రాష్ట్రం, దేశం బాగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ ్యమన్నారు. వచే ్చ ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అనంతరం ప్రజా చైతన్యయాత్ర తిప్పర్తి, కచలాపురం గ్రామాల్లో కొన సాగింది. ఈ సందర్భంగా ఆయన కిష్టాపురం గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తలారి రాములును పార్టీ కండువాతో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్, మాజీ ఎంపిపి పోలగాని సత్యంగౌడ్, నాయ కులు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, బీమనపల్లి సైదులు, మేక ప్రదీప్‌రెడ్డి, నక్క వెంకన్న, కందుల సూర్యప్రకాశ్‌గౌడ్, బొమ్మ గాని అనిల్‌గౌడ్, యసరాని దినేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో బిఆర్ఎస్ రాస్తారోకో

## – కల్మల్‌చెర్వులో ఉత్తమ్ దిష్టిబొమ్మ దగ్ధం

*గరిడేపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త*

రైతుబందు నిధులు విడుదల చేయవద్దంటున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వాఖ్యలను నిరసిస్తు మండల కేంద్రమైన గరిడేపల్లిలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు సంక్షేమమే లక్ష్యంగా కెసిఆర్ పాలన అందిస్తుంటే అది చూసి ఓర్వలేక స ంక్షేమ పథాకాలకు సంబంధించిన నిధులను పంపిణి చేయవద్దని ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేయటం దారుణమన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా బిఆర్ఎస్‌కు ప్రజాబలం చేకూరుతుందని ఇలాగయితే కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు పడవని గ్రహించి ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటం కాంగ్రెస్‌పార్టీకి చేతకాదని, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ పథకాలు అమలుచేస్తుంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తట్టుకోలేక ఇలాంటి ప్రజలకు, రైతులకు నష్టం జరిగే పనులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ చేయరు, చేసేవారిని చేయనివ్వరన్న చందంగా ఆపార్టీ నాయకులు తయారయ్యా రన్నారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఘనవిజయం సాధించటం ఖాయమని వారు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకు లు చేస్తున్న ప్రజావ్యతిరేక పనులను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధిచెప్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, హుజుర్‌నగర్ మార్కెట్ కమిటి డైరక్టర్ పెండెం వీరయ్యగౌడ్, మండల రైతుసమితి అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి,కుక్కడపు గుర్వయ్య, వెంకటరమణారెడ్డి, గరిడేపల్లి సర్పంచు లు త్రిపురం సీతారాంరెడ్డి, సుధీర్, ఎంపిటిసిలు రాంసైదులు, ఇసాక్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సమేతంగా ఎన్నికల ప్రచారం

*బీబీనగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



భువనగిరి నియోజవకర్గ ఎన్నిక్లల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి కుటుంబ సమేతంగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోచంపల్లి మున్సిపాలిటీలో, బీబీనగర్ పట్టణ కేంద్రంలో పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన కూతురు మన్వితరెడ్డి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటే వేయాలని ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలంతా సంక్షేమ పథకాల వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించామన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

## ...ఏఐవైఎఫ్

*చండూరు,27అక్టోబర్,ప్రభాతవార్త:*

పాలకులు అవలంభిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలతో ఉద్యమించాలని అఖిల భారత యువజన సమైఖ్య మండల అధ్యక్ష కార్యదర్శి కొండ్రెడ్డి సాయి , గడ్డం నవీన్‌లు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభ గోడ పత్రికలను చండూరు పట్టణంలోని మాదగోని నరసన్న భవన్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్, కేంద్రంలో మోడి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని , జిడిపి వృద్ధి రేటును పూర్తిగా నష్ట పరిచాయని అన్నారు. దేశ వనరులను అంబాని,ఆదానిలకు ధారాదత్తం చేసి కుటిల నీచ రాజకీయాలకు తెరలేపారని వారు ధ్వజమెత్తారు. ఈ తరుణంలో రాష్ట్ర , దేశ సమగ్రత, పరిరక్షణలకు , అభివృద్ధికి ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ నెల 29,30 తేదీలలో హైద్రాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ , శంకర్, పల్లె చరణ్, స్వామి, మోహన్, వినయ్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా గండూరి నరసింహముదిరాజ్

*చండూరు,27అక్టోబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా చండూరు మున్సిపాలిటీకి చెందిన గండూరి నరసింహ ముదిరాజ్‌ను నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి సంగ్రామ్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం తో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ కార్యకర్తలకు అందు బాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన నియామ కానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, జనరల్ సెక్రటరీ సద్గుణారావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ముదిరాజ్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకలు హర్షం వ్యక్తం చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కో-ఆపరేటీవ్ అడిట్ అధికిరి పి.ప్రవీణ్, ఎంఎఓ ముత్యాల నాగరాజులు కోరారు. మండలంలోని చౌటుప్పల్, మందోళ్లగూడెం, నేలపట్ల, ఎస్.లింగోటం, జైకేసారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం ఐకెపి కేంద్రాలను వారు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి ఎండి.జమీల్, ఎల్లయ్య, సింగిల్‌విండో సిఇఓ యర్కల రమేష్‌గౌడ్, ఎఇఓలు వెన్నెల, డబేరా, శంకరయ్య, సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

# తేమ శాతన్ని గుర్తించాకే పత్తిని విక్రయించండి

## -శ్రావణి కుమారి

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండల పరిధిలోని రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలలో పత్తి అమ్ముకోవాలి అనుకునే రైతులు కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకుని వెళ్ళకముందే తేమ శాతాన్ని గుర్తించి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్ళాలని చింతపల్లి వ్యవసాయ అధికారి శ్రావణి కుమారి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలో చింతపల్లి, గోడకొండ్ల, వింజమూరు రైతు వేదికలలో పత్తి తేమ శాతాన్ని గుర్తించే పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తేమ శాతాన్ని గుర్తించే పరికరంతో కొనుగోలుకు తీసుకువెళ్లాలనుకున్న పత్తిని ముందే తేమ శాతాన్ని గుర్తించి కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి విక్రహించాలన్నారు. 8 శాతం తేమ ఉండే విధంగా చూసుకొని మద్దతు ధరను పొందలన్నారు. మండల పరిధిలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై నల్లగొండలో కెపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దేవరకొండలో ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణా కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమీషన్ అందించే పుస్తకాలను, ఇతర మెటీరియల్‌ను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్లు, నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్‌లను సీల్ చేయడం, ఈవిఎంలు, వివిప్యాట్‌ల ఉపయోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిర్దేశిత ప్రోఫార్మా సమర్పించడం, మాక్ పోలింగ్ నిర్వహణ, ఈవిఎంలు రీప్లేస్ చేస్తే సెక్టర్ అధికారులకు సమాచారం అందించి రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పిఓ, ఏపిఓలకు రెండవ శిక్షణా కార్యక్రమంలో ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరుగుతుందని, మూడవ విడత శిక్షణలో విధులు నిర్వహిస్తున్న చోట పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని, ఎన్నికల సమయంలో ఎన్నికల కమీషన్ నూతన సూచనలు ఆదేశాలు జారీ చేస్తుందని వాటిని పాటించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి రవి, శ్రీరాములు, తహాశీల్దార్లు, శిక్షణ జిల్లా నోడల్ అధికారి రాజ్‌కుమార్, నియోజకవర్గ శిక్షణా నోడల్ అధికారి కత్తుల అరుందతి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు తరాల పరమేష్, సోమయ్య, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

**చింతపల్లి ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వ రావు చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న వేల రౌడీషీటర్లు, బ్యాడ్ క్యారెక్టర్ ఉన్న వారిని, శాంతి భద్రత పరిరక్షణకు భంగం కలిగించే వారిని బండోవర్ చెయ్యాలని ఆదేశించారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్‌ను సందర్శించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టల వద్ద పోలీసుల విధి నిర్వహణ ఎలా ఉందో పరిశీలించారు. అదేవిధంగా మండలంలో ఎక్కడెక్కడ పోలింగ్ బూతులు ఉన్నాయో, సమస్యాత్మక గ్రామాలు ఎన్ని ఉన్నాయో వాటి వివరాలను ఎస్ఐ సతీస్‌రెడ్డిని అడిగి వివరాలు సేకరించారు. అదేవిధంగా ఎన్నికల ఓటింగ్ సెంటర్లను వారు పరిశీలించారు. రహదారిపై ఎప్పటికప్పుడు పోలీసులు అలర్ట్‌గా ఉండి వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయాలన్నారు. మద్యం, డబ్బులు తీసుకెళ్తున్నట్లయితే వెంటనే ఆ వాహనాలు సీజ్ చేసి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం చింతపల్లిలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎస్పీ అపూర్వ రావును ఘనంగా శాలువాతో సత్కరించి, సాయి చిత్ర పటాన్ని అందజేశారు. వీరి వెంట దేవరకొండ డిఎస్పి, నాంపల్లి సిఐ, చింతపల్లి పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, రాచకొండ పోలీసు కమీషనర్





**భువనగిరి, ప్రభాతవార్త :** రాచకొండ పోలీసు జాయింట్ కమీషనర్ డా.తరుణ్‌జోషి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగేతో కలిసి భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించి ఎన్నికలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటు కోసం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు భద్రతా సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్‌చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, భువనగిరి ఆర్‌డీవో అమరేందర్, భువనగిరి ఏసీపీ వెంకట్‌రెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

**తిప్పర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల పోలింగ్ అనంతరం ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తిప్పర్తి మండలంలో రాష్ట్ర గిడ్డంగులసంస్థ అనిశెట్టిదుప్పలపల్లిలోని గోదాంలో అరు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌కు ఏర్పాట్లు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. మీడియాసెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు. కౌటింగ్‌హాల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, టాయిలెట్‌లు, ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్, ఫాక్స్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌న్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్‌డిఓ రవి, డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణాచారి, పంచాయతీరాజ్, ఎస్.ఈ తిరుపతయ్య,సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు, పౌర సరఫరాల శాఖ డియంనాగేశ్వర్‌రావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ చంద్రమోహన్‌రెడ్డి, ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



## తైక్వాండో పోటీలను ప్రారంభించిన రిజిస్ట్రార్



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

నవంబర్ 6 నుండి 9 వరకు సౌత్ వెస్ట్ జోన్ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్న తైక్వాండో క్రీడాకారుల ఎంపికకు పురుషుల విభాగంలో 5 కలాశాలలు, మహిళల విభాగంలో నాలుగు కళాశాలలనుండి నిర్వహిస్తున్న పోటీలను రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు శుక్రవారం ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ డా॥ఉపేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, డా॥రమావత్ మురళి,హరీష్ కుమార్, తైక్వాండో కోచులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

చంద్రగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని ఈ నెల 28.10.2023 శనివారం మ॥1:00గంటల నుండి 29.10.2023 ఆదివారం ఉ॥6:00 గంటల వరకు మూసివేయబడుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్ , ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఉ॥7:00 గంటల నుండి యధావిధిగా భక్తులకు దర్శనములు, అరిజత సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.